ప్రజాశక్తి
చిత్తూరు

సోమవారం
జనవరి-01
2018
పేజీలు -12

పాఠకులకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు



కొత్త ఆశలతో..ముందుకు సాగుదాం

జిల్లాను ఒడిఎఫ్‌గా మారుద్దాం
అభివృద్ధి దిశగా అడుగేద్దాం

ప్రజాశక్తి- యంత్రాంగం: జిల్లాను ఒడిఎఫ్‌గా మార్చేందుకు ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి. ఈ ఏడాది జిల్లాలో మంచి వర్షపాతం నమోదు కావడంతో రైతాంగంతో పాటు ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు. వచ్చే ఏడాదిలో కూడా మంచి వర్షాలు కురవాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాల లబ్ధిని అర్హులైన అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందించే ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచాలని నిర్ణయించాం. మార్చిలోపు జిల్లాలో వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో సంపూర్ణ ఒడిఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దడానికి నవనిర్మాణ దీక్ష మహా సంకల్పంలో అధికారులు, ఉద్యోగులు సమన్వయంలో పని చేయాలి. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని సూచిస్తున్నాను. తమ కార్యాలయాల్లోనే ఉండి జనవరి 2వ తేది నుండీ ప్రారంభం కానున్న జన్మభూమి, మా ఊరు కార్యక్రమంపై దృష్టిపెట్టాలని కోరుకుంటున్నాను.


కలెక్టర్ ప్రద్యుమ్న

సెంటర్‌స్ప్రెడ్‌లో...









ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

రాష్ట్రోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను పుత్తూరు మండల విద్యాశాఖాధికారి తిరుమల రాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యావనరుల కేంద్రంలో ఆదివారం సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుమల రాజు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేయాలని, ఎస్టీయు ఉపాధ్యాయ వర్గానికి చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. అనంతరం రాష్ట్ర కౌన్సిలర్ జయచంద్రన్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని , జిల్లాలో నెలవారీ పదోన్నతులను చేపట్టాలని, 2008 డిఎస్సీ హమీ పత్రాల ఉపాధ్యాయులకు జరిగిన పిఆర్‌సి నష్టాన్ని భర్తీ చేయాలని, పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని, ఇంకనూ పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు డివిజన్ కన్వీనర్ రవి, మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మునిరాములు, పవన్‌కుమార్ రెడ్డి, ఎస్టీయు నాయకులు రవిశేఖర్ రెడ్డి, గోవర్ధనుడు, అచ్యుకట్ల వెంకటేశ్వర్లు, దేవిక, శాంతి, సుజాత, నాగమణి, వెంకటరమణ, వెంకటేశులు, మణి, కేశవులు, హేమలత, భారతి, పరమేశ్వరమంగళం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రాజు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని సిడిపిఓ పద్మజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కార్యకర్తలు చిరుధాన్యాలు, బెల్లం మొదలగు ఆహార పదార్థాలను ఆదివారం అంగన్ వాడీ కేంద్రాలకు వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ గర్భవంతులు బరువు తక్కువ, పొడవు తక్కువ ఉండుట వలన వివిధ రకాల వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని, మరియు ఆరోగ్యవంతంగా పెరుగుటకు అవకాశం తక్కువని, అందువలన బాలింతలు, గర్భవతులు లో నివారించుటకు , పిల్లలలో పెరుగుదల సమగ్రంగ ఉండుటకు ప్రభుత్వం ఇచ్చు పోషకాహారాలను సద్వినియోగం చేసుకోవాలని , అలాగే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేయాలని, అందరూ సహృదయంతో చేయూత గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ గాలిముద్దు కృష్ణమ నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని ఆయ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రతి కుటుంబం శుభప్రదమైన రోజులతో ప్రశాంతంగా జీవించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ని ప్రజలు సామరస్య వాతావరణంలో స్నేహపూర్వకంగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా 2018 వ సంవత్సరంలో అభివృద్ధి పతంలో దూసకెళ్లాలని తెలిపారు.

జల్లికట్టు నిర్వహించొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి-వెదురుకుప్పం

మండలంలో ప్రజలు జరుపుకుంటున్న ఎద్దుల పరుగు పందెలను జరపకుడదని అన్నారు.ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ...ప్రభుత్వం ఆదేశాల మేరకు జలికట్టు జరపరాదని ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు. మండలంలో ప్రతి గ్రామంలో కరపత్రలను పంచిపెట్టారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలు తప్పవని అన్నారు. దామరకుప్పం గ్రామంలో జల్లికట్టుపై స్థానికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

ఆగిన భవన నిర్మాణ పనులు

అవస్థలో విద్యార్థులు భయంతో చదువులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం

ఐటిఐ భవన నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోయ్యాయి. పెచ్చులూడుతున్న భవనంలో విద్యార్థులు భయం భయంగా చదువులు నేర్చుకుంటు,అవస్థలు పడుతున్నారు.తర్వగా పూర్తి చేయాలని అక్కడ ఉన్నా విద్యార్థులు కోరుతున్నారు. వెదురుకుప్పం మండలంలో వృత్తి విద్యా కోర్సుల కళాశాల మంజూరైయింది. దీంతో 2008-09 అగస్టులో తరగతులను ప్రారంబించారు. విద్యార్థుల చదువుల కోసం వెదురుకుప్పం మండలప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులలో క్లాసులను ప్రారంబించారు. కోంత కాలానికి సోంత భవనం కోసం నివేదికను పై స్థాయిఅధికారులకు నివేదించారు. ఇందుకు స్పందించి ప్రభుత్వం 2013-జూలై 18 వ తేదిన మూడు కోట్లు అంచానాతో ఐటిఐ కాలేజ్ భవననిర్మాణనికి, అభివృద్ధికి కేటాయించారు.రెవిన్యూ వారు చిత్తూరుకు వెళ్ళె జాతీయ రహదారి ప్రక్కనే తంగేళి మిట్ట దగ్గర స్థాలం కేటాయించారు నిర్మాణ పనులను ఓ గుత్తేదారు చేజికించు కున్నారు. పనులను ప్రారంబించారు.వివిధ దశలలో భవన నిర్మాణ పనులను అపేశారు.ఇందుకు సంబందించి కళశాల ప్రిన్సిపాల్ ను వివరణ అడగగా సంబందిత గుత్తేదారునకు బిల్లులు అందలేదని చెప్పారు. ప్రస్తుతం వెదురుకుప్పం ఐటిఐ కాలేజ్ లో ఎలక్ట్రీషియన్,ఫిటర్, ఎలక్ట్రనిక్ మెకనిక్, కోప,డస్స్ మేకింగ్,డిజల్ మెకనికల్ కోర్సులు ఉన్నాయి.ఇందులో 81మంది విద్యార్థులు చేత్తి వృతులు నేర్చుకుంటు విద్యాను అభ్యాసిస్తున్నరు. ఇక్కడ సౌకర్యలు సరిగా లేవని స్థానికులు అంటున్నారు. సొంత భవన నిర్మాణ పనులు జరిగేటట్టు చూడలాని విద్యార్థులు కోరుతున్నారు. అదనపు నిధులు వచ్చాయి పనులు జరుగుతాయి- ఐటిఐ ప్రిన్సిపాల్ అగిన ఐటిఐ భవన నిర్మాణ పనులు అగిపోయిన మాట వాస్తవమే. ప్రభుత్వం నుంచి రూ- 61 లక్షలు , నాబార్డు నుంచి 39 లక్షలు వచ్చాయని చెప్పారు.



వివిధ దశల్లో ఆగిపోయిన భవన నిర్మాణ పనులు

2 నుంచి జన్మభూమి

పుత్తూరు టౌన్: జనవరి 2 నుంచి 11 వరకు జరుగు జన్మభూమి కార్యక్రమమును విజయవంతం చేయండని ఎంపిపి గంజిమాధవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుత్తూరు మండలం విద్యావనరుల కేంద్రం నందు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా ఎంపిపి గంజిమాధవయ్య , మున్సిపాల్ కమీషనర్ శ్రీహరిబాబు, ఎంఇఓ తిరుమల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విద్యార్థులకు అందించే ఉచిత యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, పాఠశాల విద్యాకమిటీ చేపట్టే కార్యక్రమాలను జన్మభూమి యందు ప్రజలకు వివరించాల్సినదిగా ఉపాధ్యాయులకు చేపట్టడమైంది. అనంతరం శ్రీహరిబాబు మాట్లాడుతూ స్వచ్ఛత సేవ లో విద్యార్థుల తల్లిదండ్రులకు మరుగుదొడ్లు కావలసిన వారు మాకు అర్జీ రూపంలో ఇచ్చి జనవరి 26 లోపల పూర్తిగా ఉన్నట్లు ఉండవలసినదిగా తెలిపారు. ఎంఇఓ మాట్లాడుతూ ప్రతి స్కూల్ నందు జరుగు జన్మభూమి కార్యక్రమములో ప్రత్యేఖముగా వివిధ రకాల చార్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర మంగళం టీం, డాక్టర్ ప్రభాకర్ రాజు, పిళ్లారి పట్టు హెచ్ఎమ్, రవికుమార్, ఉపాధ్యాయులు, సిఆర్‌పి పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యాదమరి

ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ మండల విద్యాశాఖాధికారి జయప్రకాష్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం కొత్తఆశయాలతో , ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, సుబ్రమణ్యంపిళ్లై, గుణశేఖర్, జగదీష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలలో జాగ్రత్తలు అవసరం

లేకుంటే చట్టరీత్యా చర్యలు : సిఐ మల్లిఖార్జున్ గుప్తా

ప్రజాశక్తి-నగరి

పోలీసులు ఆదేశాలను అనుసరించి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని, లేకుంటే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని నగరి సిఐ మల్లిఖార్జున్ గుప్తా హెచ్చరించారు. అలాగే గుంపులుగా రోడ్డుపై తిరగడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, యువత అత్యుత్సాహం ప్రదర్శించరాదని సూచించారు. అలాగే ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ఉత్సాహాన్ని ప్రదర్శించరాదని తెలిపారు. లేకుంటే పోలీసులు చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంటి పన్ను బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

పట్టణంలో పురపాలక సంఘంలో ఇంటి పన్ను, ఆస్తి పన్నులు, అపరాధ రుసుమును వెంటనే చెల్లించాలని పురపాలక సంఘం కమిషనర్ శ్రీహరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సకాలంలో చెల్లించకుంటే రెండు శాతం అదనపు పన్నుల భారం పడుతుందని హెచ్చరించారు.

శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస రావు 31వ తేదిన పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జడ్‌పిటిసి కళావతి, ఎంపిడిఓ దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పుత్తిపట్ల చాలా సౌమ్యుడని, ఉదారస్వభావం కల్గిన వ్యక్తి అన్ని కొనియాడారు. అనంతరం ఆయనను దుశ్శాలువ, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళి, ఎపిఎం విజయభాస్కర్, శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పుత్తూరు టౌన్: పట్టణంలోని శ్రీ వెంకటేశ పెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాలలో వైస్‌ఛైర్మన్ రావూరీ బాలాజీ ఆధ్యక్షతన ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆలమీ మీట్ -2కే17 ను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా రావూరీ బాలాజీ మాట్లాడుతూ దేశ విదేశాల నుంచి ఆలమ్నీ మీట్ కి విచ్చేసిన పూర్వవిద్యార్థులకు శుభాకాంక్షలని, అంతేకాక కళాశాల అభివృద్ధి విషయంలో పూర్వ విద్యార్థుల సూచనలు, అభిప్రాయాలు, సలహాలు కూడా ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కిలారి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిని పొందిన విద్యార్థులు మరల ఇక్కడకు విచ్చేసి సమావేశం కావడం ఎంతో ఆనందదాయకమని, ఇంకాభవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ టి మధురాంతకం, వివిధ విభాగాల అధిపతులు , టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

మహాసభను జయప్రదం చేయండి

నగరి : విజయపురం మండల భారత కమ్యూనిస్టు పార్టీ మొదటి మండల మహాసభను మండల సిపిఐ నాయకులు ధనుంజయుల అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేఖ విదానాలకు వ్యతిరేఖంగా పోరాడాలని, నరేంద్రమోడీ అధికారానికి వచ్చిన తరువాత భారత దేశంలో హిందూ మతోన్మాదం రెచ్చిపోతున్నదని, గుజరాత్ ఎన్నికలలో ప్రధాని స్థాయి మరచి సుమారు 40 సభలు జరిపిన బిజెపి గెలవడం కూడా అంతంత మాత్రంగానే జరిగిందని తెలిపారు. అనంతరం సిపిఐ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి టి కోదండయ్య మాట్లాడుతూ విజయపురం మండలంలో 2009 లో ఇచ్చిన భూములను పరిష్కరించాలని మొట్టమొదట పోరాడిది సిపిఐ పార్టీ మండలంలో సుమారు 700 ఎకరాలను 450 కుటుంబాలకు పంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి విజయకుమార్, సిపిఐ పార్టీ నాయకులు వేలన్, హనుమంతు, జయరామయ్య, ధనుంజయులు, నాగరాజు, వెంకటేష్, గోపి, హనుమంతు, వెంకటమ్మ అమ్ములు, పార్వతి, దేశమ్మ, పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

ప్రజలను మభ్యపెట్టేందుకే జన్మభూమి

ప్రజాశక్తి-సత్యవేడు



ప్రజలను ప్రలోభపెట్టేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రమేష్ విమర్శించారు. అదివారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం పేదలను మరింత పేదలుగా మారుస్తోందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకు అధికారాలు ఇచ్చి ఇల్లు మంజూరుకు వారి ఎవరిని సిఫార్సు చేస్తే వారికి ఇల్లు మూడు లక్షల రూపాయులు మంజూరు చేసేవారు. ఇందులో అధికారుల పాత్ర నామమాత్రంగా ఉండేది. ప్రస్తుతం ఇల్లు మంజూరు చేయాలంటే కింది స్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకూ లబ్ధిదారుని అర్హతలు పరిశీలించి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నుండి అదేశాలు జారీ చేసిందన్నారు. సర్వేలు నిర్వహించకుండా ఇళ్లను ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. అధికార పార్టీ వారికే గృహాలను, మరుగుదొడ్లను మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇలానే వ్యవహరిస్తే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఏర్పేడు మండలంలోని మర్రిమంద రాస్ డేకేర్ సెంటర్‌లో వృద్ధులకు పాపానాయుడు పేటకు చెందిన తంబా సుబ్రమణ్యం ,కో ఆపక్షన్ సభ్యులు చంద్రశేఖర్ చీరలు పంపిణీ చేశారు. వీరు పది సంవత్సరాలుగా ఈ ఆశ్రమానికి తమవంతు సాయం చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా ఆదివారం ఆశ్రమంలో ఉన్న వారందరికి వనభోజనాలతో పాటు దుప్పట్లు, చీరలు, నగదు సాయం అందించారు. గుడిమల్లం ఛైర్మన్ భత్తల గిరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మేకలతూరు బ్రదర్స్ ఈ ఆశ్రమానికి సేవలందిస్తున్నారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందస్వామి, సుబ్రమణ్యం, అన్నాదొరై, కుమార్, కరుణ పాల్గొన్నారు.



రైతు హత్య



హత్యకు గురైన రైతు

ప్రజాశక్తి-కెవిబిపురం

మండలంలోని మఠం గ్రామంలో ఓ రైతు హత్యకు గురయ్యాడు. గ్రామానికి చెందిన కుప్పయ్య (50) రోజులా పొలానికి వెళ్లాడు. చుట్టు పక్కల పొలాల వారు తమ పొలాలకు నీరు కట్టేందుకు వెళ్లగా కుప్పయ్య శవమై ఉండటాన్ని చూసి ఎస్ఐ పరుశురాంకు సమాచారం అందించారు. సిఐ కొండయ్య పోలీసు జాగిలాలతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పాత కక్షలే హత్యకు కారణమై ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు.



పోలీసు జాగితాలతో ఘటనా స్థలంలో పోలీసులు

గుర్తుతెలియని వ్యక్తి దారుణహత్య


ప్రజాశక్తి: -పీలేరు

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 40 నుంచి 45 సంవత్సరాల లోపు ఉండే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు ఇటుక రాళ్లతో తలపై మోది హత్య చేశారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వేణుగోపాల్, ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంను రంగంలోకి దింపి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆచూకి గురించి తెలిసిన వారు 08584-200233, 9440796744, 9440796745లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



హత్యకు గురైన గుర్తు తెలియని వ్యక్తి

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న మురళీ

ప్రజాశక్తి - తవణంపల్లె

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలోని మత్తం క్రాస్ సమీపంలో గల మామిడితోపులో చోటుచేసుకుంది. ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఎగువ వెంకటాపురం గ్రామానికి చెందిన మురళీ (54) కుటుంబ ఖర్చుల నిమిత్తం పలువురి వద్ద అప్పులు చేశాడు. గత కొంత కాలంగా అప్పిచ్చిన వారు అప్పులు కట్టమని ఒత్తిడి చేయడంతో మూడు రోజుల క్రితం ఇంటి నుంచివెళ్లిన ఆయన తిరిగి రాలేదు. ఆదివారం తన కోళ్లఫారం సమీపంలో గల మామిడితోపులో ఉరివేసుకొని మృతిచెంది ఉండడాన్ని గమనించిన మామిడితోట కాపలాదారుడు జయచంద్ర మృతుని బంధువులకు సమాచారం అందించారు. మృతుని కుమారుడు మనోజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో ఆస్తి నష్టం

ప్రజాశక్తి-తొట్టంబేడు

విద్యుదాఘాతంతో భారీ ఆస్తినష్టం జరిగిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పట్టణంలోని సాయిబాబా గుడి ఎల్ఐసీ కాలనీలో ఆదివారం విద్యుదాఘాతంతో రూ.15 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. దీంతో కాలనీవాసుల ఇళ్లలోని టివిలు, ఫ్రిజ్‌లు, వాషింగ్‌మిషన్లు, హిటర్లు మొత్తం కాలిపోయాయి. ఇలా జరగడం గత మూడు నెలల్లో ఇది మూడోసారి కావడంతో ప్రజలు శ్రీకాళహస్తి-చెన్నయ్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. స్పందించిన విద్యుత్ డిఇ ధనశేఖర్‌రావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పది రోజుల్లో సమస్య పరిష్కారస్తామని ఆయన హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

తప్పిన ప్రమాదం

సప్తగిరి గ్రామీణ బ్యాంకు దగ్గర 33కెవి లైన్లు తెగి గ్రామీణ బ్యాంకు వద్ద పడ్డాయి. తరుచూ ఈ బ్యాంకు దగ్గర వందల సంఖ్యలో మహిళ సంఘాలు వారు, బ్యాంకు ఖాతాదారులు ఉంటారు. ఆదివారం సెలవు కావడంతో ప్రమాదం తప్పింది.

'హరికంఠేశ్వర' విలీనానికి సహకారం



విన్నపాలు పరిశీలిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

ప్రజాశక్తి-నాగలాపురం

మండలంలోని ఉత్తరకోట వీధిలో వెలసిన హరికంఠేశ్వరాలయాన్ని టిటిడిలో విలీనం చేసేందుకు సహకరిస్తానని దేవదాయశాఖా మంత్రి టి.మాణిక్యలరావు అన్నారని స్థానిక బిజెపి అధ్యక్షుడు సెల్వం, సంపత్ మొదిలియార్‌లు అన్నారు. శనివారం వీరు విజయవాడలో మంత్రిని కలిసి ఆలయ సమస్యలను విన్నవించారు. ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలో నుంచి టిటిడిలో విలీనం చేయడానికి కోరేమన్నారు. సురటిపల్లీ పల్లికొండేశ్వర ఆలయానికి రెగ్యులర్ ఇఒను, హరికంఠేశ్వర ఆలయానికి అర్చకుల నియామకం చేయాలని కోరినట్లు చెప్పారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిత్య

ప్రజాశక్తి-నాగలాపురం

స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో అంబేద్కర్ యంగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే తలారి ఆదిత్య ఆదివారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాలాజీరెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, నాయకులు భాస్కర్‌శెట్టి, పార్తిబన్, ఆటో బాలాజీ, శ్రీనివాసులు యాదవ్, పురుషోత్తమ్ నాయుడు, పరుశురాం శిల్పి పాల్గొన్నారు.

'జన్మభూమి' విజయవంతానికి కృషి

ప్రజాశక్తి-నాగలాపురం

జనవరి రెండోవ తేదీ నుంచి 11వ తేదీ వరకూ జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమ విజయవంతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఇఒ బాబయ్య తెలిపారు. ఆదివారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయ సమావేశ భవనంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో జరిగే జన్మభూమిలో ప్రతి పాఠశాల ఆవరణంలో జన్మభూమికి సంబంధించిన బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పాఠశాలకు అవసరమైన వాటిని అర్జీల రూపంలో ఇవ్వాలని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ

చదువులు సరే.. ఉపాధి ఏది..?

ఫార్మా-డీ చదివిన ఉద్యోగాలు నిల్
లక్షల ఫీజులు చెల్లించిన ఫలితం లేదు
రోడ్డున పడుతున్న వేలాది మంది విద్యార్థులు
పట్టించుకోని పాలకులు



ప్రజాశక్తి-తిరుపతి సిటి

యువతలో నైపుణ్యానికి పదునుపెట్టేందుకు, అన్ని రంగాల్లో సాంకేతికను అందిపుచ్చుకుని దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ఏడాదికేడాదికి సరికొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నాం... అంటూ చంకలు గుద్దుకుంటున్న పాలకులు కోర్సు పూర్తి చేసిన వారికి ఉపాధి కల్పించడంలో చేతులు లెత్తేయడం శోచనీయం. ఫార్మా-డీ కోర్సు పూర్తి చేసిన పట్టభద్రులకు ఇప్పటి వరకు ఉపాధి చూపకపోవడంతో వేలాది మంది విద్యార్థులు రోడ్డెక్కారు. లక్షల రూపాయలు ఫీజులు చెల్లించుకున్న ప్రభుత్వాలు మాత్రం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరించడం గమనార్హం.



ప్రపంచ దేశాల్లోనే అత్యంత యువశక్తి ఉన్న బలమైన దేశం భారతదేశం. యువశక్తి తలుచుకుంటే సాధించలేనిది ఏమి లేదు. యువతంతా సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుంటే అనతి కాలంలోనే దేశాన్ని ప్రపంచ దేశాల్లో నెంబర్‌వన్ స్థానంలో ఉంచొచ్చని పాలకులు పదే పదే చెబుతుంటారు. యువతను దేశాభివృద్ధి వైపు మళ్లించేందుకు రకరకాల శిక్షణ ఇస్తున్నట్లు ఊకదంపుడు ప్రసంగాలకు కొదవలేదు. కోర్సులు ప్రవేశపెట్టి, శిక్షణలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఆ యువశక్తి భవిష్యత్ ఏంటో ఒకరంటే ఒకరు కూడా ఆలోచించకపోవడం శోచనీయం. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో రకరకాల ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు తదితర వాటి వల్ల మనుషులు సోకే వ్యాధుల సంఖ్య పెరుగుతున్నాయి. ఏ జబ్బుకు ఎలాంటి మందులు వాడేలో అర్థంకానీ పరిస్థితి. ఇప్పటికి కొన్ని జబ్బులకు రానీయకుండా ముందుగానే మందులు వాడడం తప్ప వచ్చిన తర్వాత నయం చేసే మందులు లేవంటే అతిశయోక్తి కాదు. ఏ జబ్బుకు ఎలాంటి మందులు వాడాలి, ఏ మోతాదులో వాడాలో చెప్పగలిగే వ్యక్తి డాక్టరు. డాక్టరకంటే ఎక్కువగా మందుల గురించి అవగాహన ఉన్న వారు ఫార్మిస్టులు. ఏ మందును ఎంత రసాయన పదార్థాలు ఉన్నాయి, ఏ మందును ఏ వయస్సు వారు వాడాలి తదతర అంశాలు క్షుణంగా తెలుసుకునేందుకు డాక్టర్ ఆఫ్ ఫార్మశీ కోర్సు పూర్తి చేసిన వారు చెప్పగలరు. గతంలో ఈ కోర్సులు కేవలం విదేశాల్లో మాత్రమే ఉండేవి. భారతదేశంలో కూడా ఈ కోర్సును ప్రవేశపెట్టాలని 2008లో అప్పటి పాలకులు డాక్టర్ ఆఫ్ ఫార్మశీ కోర్సును దేశంలో ప్రవేశపెట్టారు. 6 సంవత్సరాల వ్యవధి గల ఈకోర్సు పూర్తి చేయాలంటే మేనేజ్‌మెంట్ కోటాలో ఒక వ్యక్తి సుమారు 20 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. కోర్సును ప్రవేశపెట్టిన పాలకులు దానికి క్యాడర్‌ను సృష్టించడం మరిచిపోయారు. అసలు కళాశాలల్లో ఏదైన కొత్త కోర్సును ప్రవేశపెట్టాలంటే యుజిసి అనుమతి తప్పనిసరి. డాక్టర్ ఆఫ్ ఫార్మశీకి యుజిసి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం.

ఉపాధి ఎక్కడ..?


2008లో దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన డాక్టర్ ఆఫ్ పార్మశీ కోర్సులో దేశ వ్యాప్తంగా 25 కళాశాలలో 300 మందిని కోర్సులో అడ్మిట్ చేసుకున్నారు. 2014కి ఆ 300 విద్యార్థులు పట్టాభద్రులైయ్యారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా 180, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 80 కళాశాలలో ఈ కోర్సును ప్రవేశపెట్టారు. కేవలం తిరుపతి పరిసరాల ప్రాంతాల్లోనే ఐదు కళాశాలల్లో ఈ కోర్సును నిర్వహిస్తున్నారు. ఈ కోర్సు పూర్తి చేసుకుని ప్రతి ఏడాది వెయ్యి మందికిపైగా విద్యార్థులు బయటకొస్తున్నారు. కానీ వారికి ప్రభుత్వం ఎలాంటి ఉపాధి కల్పించడం లేదు. ఈ కోర్సు పూర్తి చేసిన వారు డ్రగ్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, పాయిజన్ ఇన్ఫర్మేషన్ సెంటర్లు, డ్రగ్ డీ ఆడిక్షన్ సెంటర్లు, పేషియంట్ కౌన్సిలింగ్ సెంటర్లు, ప్రభుత్వ జనరిక్ మందుల షాపులను నడుపుటకు, ఫార్మకో విజిలెన్స్ విదులు, క్లీనికల్ రీసర్చ్ ఆన్ హ్యూమన్స్, ప్రతి 50 పడకల ఆసుపత్రిలో క్లీనికల్ ఫార్మసిస్టును తప్పనిసరిగా నియమించాలి, ప్రతి ఫార్మడీ బోధన కళాశాలలో తప్పనిసరిగా ఫార్మడీ పట్టభద్రులను నియమించాల్సి ఉంది. ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోకపోవడం దారుణం. ఒకొక్క వ్యక్తి డాక్టర్ ఆఫ్ ఫార్మశీ కోర్సును పూర్తి చేసేందుకు ప్రభుత్వమే సుమారు 7 లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ వారికి ఉపాధి కల్పించడంలో మాత్రం ఇప్పటి వరకు కనీసం ఆలోచించకపోవడం విడ్డూరం. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఏమి చెయ్యాలో తెలియక ఆయోమయ పరిస్థితిలో ఉన్నారు. విధిలేని పరిస్థితిలో తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గత ఐదు రోజుల నిరాహారదీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పాలకులు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని పలువురు నిపుణులు, మేధావులు కోరుతున్నారు.

రికార్డు స్థాయిలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం

ప్రజాశక్తి-తిరుమల

తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రెండు రోజులు కలిపి రికార్డు స్థాయిలో 1.75 లక్షల మందికి టిటిడి వైకుంఠ ద్వార దర్శనం కల్పించింది. డిసెంబరు 29న వైకుంఠ ఏకాదశి నాడు తిరుమల మొత్తం భక్తులతో నిండిపోయింది. ఏకాదశి నాడు 74,012 మంది వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ద్వాదశి నాడు మునుపెన్నడూ లేనివిధంగా 1,01,246 మంది వైకుంఠద్వారంలో ప్రవేశించారు. ఈ రెండు రోజుల్లో 1,75,258 మంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించి టిటిడి చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది.

జనవరి 24న తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి


సూర్యప్రభ వాహనంపై స్వామివారు

ప్రజాశక్తి-తిరుమల:

జనవరి 24వ తేదీ సూర్యజయంతిని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి ఉత్సవాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. రథసప్తమి పర్వదినాన స్వామివారు ఒకే రోజున ఏడు ప్రధాన వాహనాలపై ఊరేగే కారణంగా, 'రథసప్తమి'ని ఒకరోజు బ్రహ్మోత్సవాలు, ఉప బ్రహ్మోత్సవాలని కూడా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమంత వాహనాలతో పాటు చక్రస్నానం అనంతరం కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు.దీనితో టిటిడి మాఢవీధుల్లో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టనుంది.

ఎస్వియులో బాలసుబ్రమణ్యానికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థి పి. బాలసుబ్రమణ్యంకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రాణాధికారి వి. సుధాకర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎస్వీయూ విశ్రాంత అధ్యాపకులు ఆచార్య పి. గోవిందరాజులు మార్గదర్శకంలో 'బూట్‌నెక్స్ టూ పార్‌లల్ అప్లికేషన్ పెర్మాన్స్ ఇన్ మల్టీ-కోర్ ఆర్కిటెక్చర్ యూజింగ్ లైనెక్స్' అనే అంశంపై పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలకుగాను ఎస్వీయూ బాలసుబ్రమణ్యంకు కంప్యూటర్ సైన్స్ విభాగంలో పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సుబ్రమణ్యంకు అభినందనలు తెలిపారు.


బాలసుబ్రమణ్యం

రైతే నిజమైన దేశభక్తుడు : ఎస్వియు విసి దామోదరం

ప్రజాశక్తి - క్యాంపస్: భారతదేశానికి వెన్నెముక రైతేనని, అటువంటి రైతే నిజమైన దేశభక్తుడని ఎస్వీయూ వీసీ దామోదరం పేర్కొన్నారు. స్థానిక విశ్వం హైస్కూల్‌లో ఎపి యూనివర్సల్ డాన్స్ రికార్డు హిడెన్ ఐడెల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిన్నిస్‌బుక్ భరతనాట్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో ప్రతి ఒక్కరి కంచంలో అన్నం రావాలంటే రైతు నిస్వార్థంగా పండించిన ధాన్యమే కారణమన్నారు. అటువంటి రైతు ఎటువంటి కల్తీలు చేయకుండా మార్కెట్‌లోకి సరుకును నిస్వార్థంగా తాను పడినశ్రమను మాత్రమే నమ్ముకున్నాడన్నారు. విద్యార్థులకు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా అవసరమేనన్నారు. చదువులతో ఒత్తిడి పెరిగిపోతుందని, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. తితిదే స్పెషల్ ఆఫీసర్ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఒకే రోజు ఒకే సమయంలో గిన్నిస్ రికార్డ్స్ కోసం తిరుపతి దేవుని సన్నిధిలో నిర్వహించడం హర్షనీయమన్నారు. తిరుపతి ఎంఎల్‌ఏ సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కళాకారులును, కళలను సిఎం నారా చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారన్నారు. తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ రైతు కష్టంను ఈ కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారని కొనియాడారు. విద్యార్థుల భరతనాట్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీసంగీత కళాశాల ప్రిన్సిపాల్ వైవిఎస్. పద్మావతి, అధ్యాపకులు దేవేంద్ర పిళ్లై, విశ్వం విద్యా సంస్థల అధినేత విశ్వనాథరెడ్డి, కల్చరల్ కో ఆర్డినేటర్ పి.శరత్‌చంద్ర, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిర్వాహకులు రంజిత్ కుమార్, సుజన యాదవ్, పత్తిపాటి వివేక్, శివప్రసాద్, సురభిరాయల్, సురభి ఆనంద్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా డ్రోన్ సహాయంతో రికార్డు చేసి గిన్నిస్ బుక్ రికార్డు కోసం పంపించినట్లు నిర్వాహకులు తెలిపారు.


నాట్యం చేస్తున్న విద్యార్థులు

రైతున్నలకు, చేనేత కార్మికులకు తోడుగా ఉంటా- జగన్

ప్రజాశక్తి-మదనపల్లె రూరల్: వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం తంబళ్లపల్లె మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోయారని టిడిపి పాలనలో ప్రజలు సంతోషంగా లేరని అన్నారు. దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి పాలనలో రైతన్నలు, చేనేత కార్మికులు సంతోషంగా ఉన్నారని, టిడిపి ప్రభుత్వంలో ఆత్మహత్యలకు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. చంద్రబాబు ఎన్నికలపుడు వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. రూ.87,612 కోట్ల రూపాయలు వ్యవసాయ రుణాలు పూర్తిగా మాఫీ కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని అప్పుడు మాటలు చెప్పి ప్రజల గొంతుకోసారని అన్నారు. తంబళ్లపల్లె మండలం ఎర్రసానివారిపల్లెలో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పంట పొలాలను పరిశీలించి కనీసం గిట్టుబాటు ధర కూడా రాలేదని, లక్ష రూపాయల వరకు నష్టపోయారని రైతులు వాపోయారు. తాను అధికారంలోకి వచ్చాక రైతులకు అండగా ఉంటూ గిట్టుబాటు ధరతో పాటు వ్యవసాయ రుణాలను వడ్డీ లేకుండా ఇస్తానిని హామీ ఇచ్చారు. మదనపల్లెకు చెందిన వైఎస్‌ఆర్‌టిఎఫ్ ఉపాధ్యాయులు కాంట్రిబ్యూషన్ స్కీం రద్దు చేయాలని, 1989లో డిఎస్సి ప్రత్యేక ఉపాధ్యాయులకు రూ.398ల నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. అలాగే పది నెలల పిఆర్‌సి బకాయిలు, రెండవ విడత కరువు భత్యం, నూతన పిఆర్‌సిని వెంటనే అమలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలి జగన్‌మోహన్‌రెడ్డికి ట్రెజరర్ జివి.ప్రసాద్, ప్రెసిడెంట్ ఎం.నారాయణరెడ్డి, విష్ణువర్దన్‌లు వినతి పత్రాన్ని అందించారు. దీనికి జగన్ స్పందిస్తూ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవన్నీ అమలు జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్ర అనంతరం 49వ రోజు పాదయాత్రలో మదనపల్లె డివిజన్‌లో పాదయాత్ర కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నారాయణస్వామిరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైఎస్ఆర్ విద్యార్థి సంఘం

ప్రజాశక్తి - క్యాంపస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవాలనే ఉద్దేశంలో ప్రజాసంకల్ప యాత్రను వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఇడుపులపాయలో ప్రారంభించిన ఈ ప్రజాసంకల్పయాత్ర కడప, కర్నూల్, అనంతపురం జిల్లాలలో జరిగింది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో ప్రజాసంకల్ప యాత్రలో ఉన్న యువజన,శ్రామిక,రైతు కాంగ్రెస్ పార్టీ అధినేతను విద్యార్థి సంఘం నాయకులు కలిసారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు వి. హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ అన్నకు వివరించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి అంక్షలు లేని ఫీజు రియింబర్స్‌మెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసి, ఇబిసి విద్యార్థులకు హాస్టల్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని కోరారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు లక్షా యాభై వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని, చదువుతున్న ప్రతి విద్యార్థికి ఫ్రీ బస్‌పాస్‌లు ఇవ్వాలని విన్నవించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తానని జగన్ అన్న హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ క్యాంపస్ అధ్యక్షుడు హేమంత్ కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మురళీధర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



జగన్‌కు మద్దతుగా వైసిపి నేతలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ప్రజా సంకల్పయాత్రకు మద్దతుగా రొంపిచెర్ల మండల వైసిపి నేతలు జగన్‌ను కలిసి తమ మద్దతును తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి సలీంబాషు, రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి రాయచోటి ఇబ్రహీంఖాన్, వైసిపి జిల్లా కార్యదర్శి చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కన్వీనర్ చెంచిరెడ్డి, నాయకులు సూర్యనారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి, విజయశేఖర్‌బాబు, రెడ్డీశ్వర్‌రెడ్డిలు మద్దతు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని జగన్ సూచించినట్లు తెలిపారు.

'పరమహంస'లో ఫ్యాషన్‌పెరేడ్



హొయలొలికిస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి-శాంతిపురం

మండల పరిధిలోని స్థానిక పరమహంస యోగానంద విద్యాలయంలో ప్రిన్సిపల్ హెచ్‌బి.ఆజాద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆధునిక వస్త్రధారణ ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేటితరం వస్త్రధారణను ధరించి హొయలొలికిన తీరు చూపరులను ఆకట్టుకుంది. ఈ ఫ్యాషన్‌పెరేడ్‌లో పాల్గొన్న చిన్నారులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

వేడుకలపై పోలీసుల ఆంక్షలు

ప్రజాశక్తి-శాంతిపురం

మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాళ్ళబూదుగూరు పోలీసులు పలు ఆంక్షలు విధించారు. కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో మండల ప్రజలు, యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, సరైన ధృవపత్రాలు లేకుండా పట్టుబడడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెంట్ లేకుండా డ్రైవింగ్ చేయడంలాంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీగా జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.

నల్లారికి దాసరి సంఘం మద్దతు



కిషోర్‌ను కలసిన దాసరి సంఘం నాయకులు

ప్రజాశక్తి -పీలేరు

పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని దాసరి సంఘం నాయకులు ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి ఘనంగా సన్మానించారు. తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆ సంఘ నాయకులు అధ్యక్షులు రవి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రమణమ్మ, నేతలు సుమలత, శిరీషలు మాట్లాడుతూ దాసరి సంఘం సమస్యల పరిష్కారానికి కిషోర్‌కుమార్‌రెడ్డి ఎంతో కృషిచేశారని అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో నల్లారి గెలుపుకు దాసరి సంఘం కృషి చేస్తుందని తెలిపారు.

రైతు అరెస్టు

ప్రజాశక్తి-సత్యవేడు

ఆరూరు గ్రామానికి చెందిన రైతు తేజోమయనందాన్ని శ్రీసిటీ భూములను దున్నినందుకు ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ మల్లేష్‌యాదవ్ వివరాల మేరకు శ్రీసిటీకి సంబంధించిన భూములను 19వ తేదీ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దున్నుకోవడం సరికాదని శ్రీసిటీకి చెందిన సెక్యూరిటి జిఎం అల్తాఫ్ 19వ తేదీ ఆరూరు గ్రామస్తులపై ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఆదివారం తేజోమయానందాన్ని అరెస్టు చేసి జడ్జి ఆదినారాయణ ముందు హాజరుపరచగా 15 రోజులు రిమాండుకు పంపారు.

డ్రమ్‌సీడర్‌తో సాగు లాభదాయకం



డ్రమ్‌సీడర్ పద్ధతిలో సాగుచేస్తున్న వరి పంట

రామకుప్పం: డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగు రైతులకు లాభదాయకమని వ్యవసాయాధికారి షణ్ముగం, వ్యవసాయ విస్తరణాధికారి శివశంకర్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కొడిగుండ్లపల్లి గ్రామంలో ఆదివారం రైతు రామచంద్ర పొలంలో డ్రమ్‌సీడర్ పద్ధతి ద్వారా వరిపంట వేశారు. ఈ పద్ధతిలో ఎకరా పొలానికి 8 నుండి 12 కిలోల విత్తనాలను 24 గంటలపాటు నీటిలో నానబెట్టిన తర్వాత డ్రమ్‌లో వేసి పొలంలో లాగాలన్నారు. రబీ సీజన్‌లో నీటిని పొదుపుగా వాడుకుని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించడంతో వ్యయం తగ్గుతుందన్నారు. సాధారణంగా అయితే ఎకరా పొలానికి 30 కిలోల విత్తనాలు అవసరమవుతాయని చెప్పారు. ఆ పద్ధతిలో నారుమడి అవసరం ఉండదని, కలుపు నివారణ సైతం సులభతరంగా మారి కూలీల ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. డ్రమ్ పద్ధతి ద్వారా సాగుచేసే వరిపంట పదిరోజులు ముందుగానే కోతకు రావడంతో పాటు 30 శాతం అధిక దిగుబడి వస్తుందన్నారు. ఎకరా పొలం సాగుకు రూ.5000 నుండి 8000 వరకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. కావున రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంభించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి లాభాలబాటలో పయనించాలని ఆకాంక్షించారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న మురహరిరెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి : పేదలంతా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తోందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మురహరిరెడ్డి అన్నారు. ఆదివారం బసవరాజుకండ్రిగలోని చౌకదుకాణంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్డుదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మురహరిరెడ్డి, డీలర్ ఉమారాణి, రమేష్‌బాబు, సర్పంచి శివయ్య, పంచాయతీ కార్యదర్శి పవన్, జేబి కమిటి సభ్యులు చెంగారెడ్డి, నగేష్, వెంకటరమణ పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడంలో..



బాస్ ఆధ్వర్యంలో విద్యార్థిని సన్మానిస్తున్న హెచ్‌ఎం

ప్రజాశక్తి - పీలేరు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో బాస్ (భారతీయ అంబేద్కర్ సేన) ముందంజలో ఉంటుందని ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి గండికోట వెంకటేష్ అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి వారికి చేయూతనిచ్చి వారిని తీర్చిదిద్దుతామని అన్నారు. గత ఏడాది అండర్-14 వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైన పీలేరు కోటపల్లె బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి పి.యాసిన్‌కు నగదు బహుమతి అందించారు. బాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గండికోట వెంకటేష్, జ్ఞానం గంగిరెడ్డిల ఆధ్వర్యంలో హెచ్‌ఎం వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన దుశ్శాలువతో సత్కరించి రూ.2 వేల నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో బాస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుండుపల్లి రవి, పీలేరు నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ స్పోర్ట్స్ మస్తాన్, మండల నాయకులు నాగరాజ, ముల్లంగి కృష్ణయ్య, పీవీరమణ, నరసింహులు, మహేష్, రమణ పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-పీలేరు : ప్రభాకర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని స్థానిక సర్పంచ్ ఎఎస్.హుమయూన్, పంచాయతీ ఈవో వరప్రసాద్‌లు తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డికి ఆదివారం సన్మానసభ నిర్వహించారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందారని ఈవో వరప్రసాద్ అన్నారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావిచ్చే వారు కాదని అన్నారు. ఆయన శేషజీవిత సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది, కార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు.

జన్మభూమి షెడ్యూల్

ప్రజాశక్తి-శాంతిపురం

మండల పరిధిలో జనవరి రెండు నుండి 11వ తేదీ వరకూ జరిగే జన్మభూమి-మా ఊరు షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు. రెండో తేదీన సొన్నెగానిపల్లి, ఎంకె.పురం, మఠం, మూడున దండికుప్పం, కొలమడుగు, శివరామపురం, నాలుగున తుమ్మిశి, అబకలదొడ్డి, నడింపల్లి, ఐదున మొరసనపల్లి, కడపల్లి, కర్లగట్ట, ఆరున 121-పెద్దూరు, అనికెర, రేగడదిన్నేపల్లి, ఏడో తేదీన 64-పెద్దూరు, కోనేరుకుప్పం, సి.బండపల్లి, ఎనిమిదో తేదీన రాళ్లబూదుగూరు, చెంగుబళ్ళ, తొమ్మిదో తేదీన చిన్నారిదొడ్డి, గుంజార్లపల్లి, పదిన కెనమాకులపల్లి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులందరూ హాజరై ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజల భాగస్వామ్యాన్ని వేదికగా చేసుకుని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

రామకుప్పం : ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని జనవరి రెండు నుండి మండలంలో ప్రారంభించనున్నట్లు ఎంపిపి హేమలతా అంజనేయరెడ్డి, జడ్‌పిటిసి మునస్వామి, ఎంపిడిఓ శివప్రసాద్ తెలిపారు. 2న పంద్యాలమడుగు, గొరివిమాకులపల్లి, 3న బందార్లపల్లి, 4న కొంగనపల్లి, చెల్దిగానిపల్లి, 5న సింగసముద్రం, మనేంద్రం, 6న పెద్దూరు, ముద్దనపల్లి, 7న వీర్నమల, 8న బళ్ల, ఉన్సిగానిపల్లి, 9న విజలాపురం, కెంచనబళ్ళ, 10న రాజుపేట, బైపరెడ్డపల్లి, 11వ తేదీన రామకుప్పం గ్రామపంచాయతీల్లో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. కావున మండలంలోని వివిధశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వాలన్నారు.

మైనార్టీలపై దాడులను అరికట్టాలని ధర్నా

ప్రజాశక్తి-వికోట

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై దాడులను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని మైనార్టీ సంఘం నేతలు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో జాతీయ రహదారిపై ఆదివారం ముస్లిం మైనార్టీలు, దళిత సంఘ నేతలు ముస్లింలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నేతలు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని ఓ మసీదులో మౌజన్‌ను హత్య చేయడం దారుణమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా ప్రభుత్వం శిక్షించాలని డిమాండ్ చేశారు. మైనార్టీలకు దళిత సంఘాలు మద్దతు తెలిపి తమ సంఘీభావం ప్రకటించాయి. సంఘటనా స్థలానికి వచ్చిన ఎస్‌ఐ రవిప్రకాష్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

సిసి రోడ్లకు ఇరువైపుల మట్టి

ప్రజాశక్తి-శాంతిపురం

మండల పరిధిలోని కర్లగట్ట పంచాయతీలో ఇటీవల నిర్మించిన సిసిరోడ్లకు ఇరువైపుల మట్టిపోత పనులు చేపట్టారు. జన్మభూమి ప్రారంభం కానుండడంతో కర్లగట్ట పంచాయతీలో నూతనంగా వేసిన సిసిరోడ్లకు ఆదివారం మట్టిపోత పనులు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి రుద్రప్ప మాట్లాడుతూ జనవరి ఐదో తేదీన తమ పంచాయతీలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పంచాయతీ పరిధిలోని తాగునీరు, మురుగుకాల్వలు, విద్యుత్ సౌకర్యాల పనులను మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు వీరప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిసి రోడ్లకు ఇరువైపు మట్టి వేయిస్తున్న సర్పంచ్

కొంగొత్త ఆశలతో...నూతన సంవత్సరంలోకి

కొంగొత్త ఆశలతో..నూతన సంవత్సరంలోకి

ప్రజాశక్తి- యంత్రాంగం

కలగా, మధుర జ్ఞాపకంగా మిగిలిన 2017 కి వీడ్కోలు పలికి..కొంగొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం. కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో జిల్లా, ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు తామంతా సిద్ధమంటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు 'ప్రజాశక్తి'తో తమ భావాలను పంచుకున్నారు. గడిచిన ఏడాదిలో సాధించిన పురోగతిని, నూతన సంవత్సరంలో నిర్ధేశించుకున్న లక్ష్యాలను వెల్లడించారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...



ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం

- చల్లా వెంకటయ్య, చిత్తూరు జిల్లా సిపిఎం కార్యదర్శి

జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు చాలీ చాలని జీతాలతో అవస్థలు పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని వచ్చే ఏడాదిలో ఉద్యమాలు తీవ్రస్థాయిలో నిర్వహించేం దుకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తున్నాం. పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా ఉద్యమాలు ఉంటాయి.



పోలీసులకు సహకరించండి

- ఎస్‌పి రాజశేఖర్‌బాబు

పోలీసులు, ప్రజల మధ్య సన్నిహిత్యం పెరిగేలా అనేక కార్యక్రమాలు 2017లో చేపట్టాం. రానున్న 2018లో కూడా శాంతి భద్రతలను కాపాడటంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతాం. జిల్లాలో క్రైమ్ రేటు తగ్గింది. ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టగలిగాం. మహిళల్లో ఆత్మస్థైర్యం తెచ్చేందుకు చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతమైంది.



సంక్షేమ పథకాలతో అభివృద్ధి

టిడిపిజిల్లా అధ్యక్షులు పులివర్తి నాని

రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తోంది. రైతు, డ్వాక్రాలకు రుణాలు మాఫీ చేశాం. నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పారదర్శకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు చేపడుతున్నాం.



అభివృద్ధిని ఆదరించండి

- ఎంఎల్‌ఎ సత్యప్రభ

అభివృద్ధిని ఆదరించండి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారు. ఆయనకు ప్రజలు అండగా నిలవాలి. ఈ ఏడాది కురిసిన వర్షాలతో జిల్లాలోని రైతాంగం ఎంతో సంతోషంగా ఉంది. జిల్లాలోని అన్ని చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి.



2018 సంతోషాలు తీసుకురావాలి

- జడ్‌పి ఛైర్‌పర్సన్ గీర్వాణి

2018 సంతోషాలు తీసుకురావాలి. 2017లో కురిసిన వర్షాలతో జిల్లాలో నీటి సమస్య తీరింది. ఈ ఏడాదిలో కూడా సుభిక్షంగా వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో పాడిపంటలతో కళకళలాడుతున్నాయి. జిల్లా పరిషత్ ద్వారా తాగునీటికి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. స్వచ్ఛతేసేవా కార్యక్రమంలో ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోనేలా ధ్యేయంగా ఉన్నాం.



సైన్సుపై అవగాహన పెరగాలి

నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న కొన్ని సమస్యలకు పరిష్కారం సైన్సుపై అవగాహన పెంచుకోవడమే. మూఢనమ్మకాలతో అమాయక ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. వాస్తవాలను నమ్మాలని జనవిజ్ఞాన వేదిక కోరుకుంటోంది. ఆ దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. విద్యార్థులను ఆలోచింపజేసేలా కొత్త కార్యక్రమాలను రూపొందిస్తున్నాం. ప్రజలు మోసపోకుండా జాగృతి చేస్తోంది. రానున్న ఏడాదిలో జేవివి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రణాళిక తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం. **- జెవివి రాష్ట్ర అధ్యక్షులు గల్లా రంగనాథం**



నగరం అన్ని విధాలుగా అభివృద్ధి

చిత్తూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం. గంగినేని, కట్టమంచి, కాజూరు చెరువును అభివృద్ధి చేయడంతోపాటు పాత బస్టాండ్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాం. రానున్న రోజుల్లో చిత్తూరు అంటే సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నాం. రోడ్ల విస్తరణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం.

- నగర మేయర్ హేమలత



రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

రాయలసీమలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన రుయాకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. క్షయ వ్యాధి వార్డును అధునీకరించాం. క్యాజువాలిటీలో ఏసీ కండీషన్లు ఏర్పాటు చేశాం. సిటి స్కాన్ ఏర్పాటు, రోగులు అటెండర్లకు షెడ్, సర్జరీ వార్డు మరమ్మతు, నెఫ్రాప్లస్ బిల్డింగ్‌నిర్మాణం చేపట్టాం.

-డాక్టర్ బి.సిద్ధానాయక్, సూపరింటెండెంట్, రుయా ఆస్పత్రి, తిరుపతి.



ఆడవాళ్లమని అధైర్యపడొద్దు

ఆడవాళ్లమని అధైర్య పడకుండా అన్ని రంగాలల్లో మహిళలు రాణించాలి. స్త్రీలు, యువతులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోలీసులు అండగా ఉంటారు. సమస్య వస్తే వెంటనే పోలీస్ సాయం తీసుకోండి. ర్యాగింగ్‌ను నిరోధించేందుకు సైకిల్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. **- ఎఎస్‌పి రాధిక**



అందరికీ ఇళ్లు ఇప్పించాలి

తిరుపతిలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చాను. 2017 లో దాదాపు 2,500 మందికి రెండు విడుతలుగా ఇళ్లను మంజూరు చేశాం. 2018 లో మరో 10 వేల మందికి ఇళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. తిరుపతి రూరల్ కొత్తూరు వద్ద స్థలాన్ని సేకరించాం. నిర్మాణాన్ని చేపట్టాం. నూతన సంవత్సరంలో అందరికీ ఇళ్లు ఇప్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. జనవరి మొదటి వారంలో ప్రారంభమయ్యే జన్మభూమి - మావూరు కార్యక్రమంలో అర్హులైనవారిలో కొందరికి లక్కీడిప్ ద్వారా ఇంటి స్థలాలను కేటాయిస్తాం.

– సుగుణమ్మ, తిరుపతి ఎమ్మెల్యే



నేరాలు నియంత్రణకు కృషి

తిరుపతి అర్బన్ పరిధిలోని ప్రజలకు 2018 నూతన సంవత్సరం శుభాకాంక్షలు. అర్బన్ జిల్లా పరిధిలో నేరాలు నియంత్రించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. వారికి ప్రజలు కూడా సహకరించాలి. కొత్త సంవత్సరాది రోజున అర్ధరాత్రి పూట మద్యం సేవించి వాహనాలు నడపడం, నడిరోడ్లపై వేడుకలు చేయడం వంటివి సరైనది కాదు. అలాంటి వాటిని అరికట్టేందుకు నిఘా ఏర్పాటు చేశాం. అసాంఘిక కార్యక్రమాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా గట్టి భద్రత పెట్టాం. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి. కొత్త సంవ్సరంలో ప్రతి ఒకరు సంతోషంగా ఉండాలి.

-అభిషేక్ మహంతి, ఎస్‌పి తిరుపతి అర్బన్ జిల్లా.



ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని ఆరోగ్య సూత్రాలు తప్పని సరిగా పాటించాల్సిన అవసరం ఉంది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇంటి పరిసరాలతో పాటు గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం సురక్షితం.

- డిఎంఅండ్‌హెచ్ఒ విజయగౌరి



రైతుల్లో నూతన ఉత్తేజం వచ్చింది

గత ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో కురిసిన వర్షాలతో జిల్లాలోని రైతుల్లో నూతన ఉత్తేజం వచ్చింది. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు బిజీగా ఉన్నారు. వర్షాలతో కొంత మేరకు నష్టం వాటిల్లినా ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కలిగింది. నూతన పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులను చైతన్యం చేసేందుకు వ్యవసాయశాఖ కృషి చేస్తోంది. ఈ మేరకు రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. నూతన సంవత్సరం రైతుల్లో ఆనందం నింపాలని వ్యవసాయశాఖ కోరుకుంటోంది.

- వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్



నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

తుడా ఛైర్మన్ పదవి ఈ 2017లో నన్ను వరించింది. 35 ఏళ్ల పాటు పార్టీకి పనిచేస్తే ఈ ఏడాది నాకు ప్రత్యేక గుర్తింపు లభించింది. నాపై పార్టీ అధిష్టానం, ప్రజలు ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. తిరుపతిని స్వచ్ఛ తిరుపతిగా, స్మార్ట్‌సిటీగా మార్చేందుకు కృషిచేస్తున్నా. 2018లో తుడా, ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టబోయే పలు ప్రాజెక్టులతో తిరుపతి రూపు రేఖలు మారుతాయనడంలో సందేహం లేదు. తిరుపతి పారిశ్రామికంగా విశేష పురోగతి సాధిస్తుంది. రాష్ట్రంలోనే మేటి నగరంగా రూపుదిద్దుకుంటుంది.

- నరసింహయాదవ్, తుడా ఛైర్మన్



శ్రామిక, కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తాం

పీడిత, శ్రామిక, కార్మిక, కర్షకులకు అండగా నిలుస్తాం. 2017లో ప్రభుత్వం రైతుల నుంచి పెద్దఎత్తున భూమిని దౌర్జన్యంగా లాక్కునేందుకు ప్రయత్నించింది. బాధితులకు 2013 భూపరిహార చట్టం ద్వారా నష్టపరిహారం ఇప్పించేందుకు పెద్దఎత్తున పోరాటాలు చేశాం. అలాగే ఇటీవలే నిర్వహించిన 12 వ జిల్లా సిపిఎం మహాసభల్లో తిరుపతి, చిత్తూరు కేంద్రాలుగా రెండు జిల్లా కమిటీలను ఏర్పాటుచేసుకుని పోరాటాలకు సిద్ధమయ్యాం. **- అంగేరి పుల్లయ్య, సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి**



ఆర్థిక చేయూతతో అభివృద్ధి

ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతతో మహిళలు అభివృద్ధి చెందాలి. స్వయం ఉపాధి కోసం డిఆర్‌డిఎ ద్వారా వృత్తి విద్యా శిక్షణ ఇస్తోంది. మహిళా ఆర్థిక చేయూత కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వీటిని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సంవత్సరం మహిళల్లో వెలుగులు నింపాలని కోరుతూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- డిఆర్‌డిఎ పీడీ రవిప్రకాష్‌రెడ్డి



ప్రజాపోరాటాలకు వెన్నుదన్ను

ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా పిడిఎఫ్ నిలుస్తోంది. 2017లో ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా విఠపు బాల సుబ్రమణ్యం, నన్నూ మళ్లీ అఖండ మెజార్టీలతో ప్రజలు, ప్రజా సంఘాలు గెలిపించాయి. సమస్యలపై శాసనమండలిలో ప్రజాగొంతుకై వినిపిస్తున్నాం. ఈ నూతన సంవత్సరంలోనూ పిడిఎఫ్ ప్రజా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది.

– యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, పిడిఎఫ్ ఎమ్మెల్సీ



పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ యువతకు ఉపాధి

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలశాఖ ముందుకు సాగుతోంది. బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నాం. ఈ ఏడాదిలో జిల్లాలో అనేక కొత్త పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయి.

- పరిశ్రమలశాఖ జిఎం వేణుగోపాల్‌రెడ్డి



స్మగ్లింగ్ మూలాలపై ఉక్కుపాదం

శేషాచలం అడవుల్లో కొనసాగుతున్న ఎర్రచందనం స్మగ్లింపై టాస్క్‌ఫోర్స్ ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే స్మగ్లింగ్ మూలాలను కనుగొని వాటిని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్ 2017 లో పనిచేసింది. తమకున్న శక్తిసామర్థ్యాల కంటే ఎక్కువగానే సిబ్బంది పనిచేశారు. రాష్ట్ర డిజిపి, ముఖ్యమంత్రి సైతం ప్రత్యేకంగా అభినందించేలా పనిచేశాం. రాబోయే నూతన సంవత్సరంలోనూ మరింత మెరుగైన పనితీరుతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకుని జాతి సంపదను పరిరక్షిస్తుందనడంలో ఎలాంటి సందేహం వద్దు. దేశ, విదేశాల్లో టాస్క్‌ఫోర్స్‌కు దొరకకుండా తిరుగుతున్న స్మగ్లర్లను పట్టుకుని తప్పకుండా చట్టానికి అప్పగిస్తాం. **- కాంతారావు, టాస్క్‌ఫోర్స్ డిఐజి, తిరుపతి**

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు
సోమవారం 1 జనవరి 2018

'రమాదేవి'లో కంటి వైద్య విభాగం ప్రారంభం



తిరుపతి టౌన్

రమాదేవి ఆస్పత్రిలో కంటి జబ్బుల విభాగాన్ని రిధిమా చారిటబుల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి. సత్యప్రసాద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ డిబి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో కంటి వైద్య పరీక్షలు, ఆపరేషన్ల కొరకై ప్రత్యేక వైద్య పరికరాలు, సీనియర్ నేత్ర వైద్యులను నియమించామని, కంటికి సంబంధించిన మైక్రోస్కోప్, లేజర్ చికిత్సా పరికరాలను అమెరికా నుంచి తెప్పించామని తెలిపారు. జనవరి 16 నుంచి పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లుతెలిపారు. లాసిక్, లేజర్ చికిత్సలు కూడా అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. కోత కుట్టు లేకుండా చిన్నపాటి స్క్రూలను అమర్చి ప్లాస్టిక్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఆర్థో విభాగాల సంయుక్తతో ఆధునాతన చికిత్సలు పూర్తి ఉచితంగా ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా ఇఎస్ఐ, ఇహెచ్‌ఎస్, ఇసిహెచ్‌ఎస్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పూర్తి ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకుమార్ నేత్రవైద్యులు శివప్రసాద్, చందన్‌కుమార్, నాగరాజు, శ్రీనివాసమూర్తి, కిషోర్‌లు పాల్గొన్నారు.

'రమాదేవి'కి స్వచ్ఛ సర్వేక్షణ్ ఎక్సలెన్సీ అవార్డు

తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ పర్యవేక్షణ 2018 ర్యాంకింగ్ పోటీలలో రమాదేవి ఆస్పత్రిని ఎంపిక చేస్తూ మున్సిపల్ కమిషన్ సిహెచ్ హరికిరణ్, తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ చేతులమీదుగా అభినందన పత్రాన్ని రమాదేవి ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ డిబి శశిధర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడినటువంటి స్వచ్ఛత ప్రమాణాలు పాటిస్తున్నట్లు, పరిసరాల పరిశుభ్రత, తడి పొడి చెత్తలను, హాజర్డస్ వేస్ట్ మెటీరియల్‌ను విడివిడిగా సెగ్రిగెట్ చేసి, బయోమెడికల్ వేస్ట్ ప్లాంట్‌కు తరలిస్తున్నామన్నారు. వ్యర్థాలను సేకరిస్తున్న సిబ్బందికి గ్లౌజ్, మాస్కులు అందిస్తున్నామని తెలిపారు. బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు పంపుతున్నట్లు తద్వారా ఆస్పత్రి వాతావరణం, పరిసరాలు పరిశుభ్రంగా ఇన్‌ఫెక్షన్‌లు రాకుండా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవార్డు మరింత బాధ్యతలు పెంచిందని తెలిపారు.





ఆకట్టుకుంటున్న బొకేలు






ప్రజాశక్తి-తిరుపతి

సిటి 2018 నూతన సంవత్సరం సందర్భంగా పలువురికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు నగర వీధుల్లో పలు విక్రయ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బొకేలు నగరవాసులను ఆకట్టుకున్నాయి. బెంగుళూరు, మైసూరు, కృష్ణగిరి, వేలూరు, తిరుణ్ణామలై, కుప్పం, అనంతపురం జిల్లాల నుంచి తీసుకొచ్చిన రకరకాల పుష్పాలతో, వివిధ రకాల ఆకులతో బొకేలను సుందరంగా అలంకరించారు. ఒక్కో బొకే రూ.100 నుంచి రూ.3500 వరకు ధర పలుకుతుంది. మిత్రులకు, శ్రేయోభిలాసులకు, కుటుంబ సభ్యులకు, బంధువులకు పూల బొకేలతో పాటు స్వీట్లు, కేక్‌లు, గ్రీటింగ్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపేందుకు నగరవాసులు బొకేలను కొనుగోలు చేయడం ఆనవాయితీ. తిరుపతి నగరంలోని గాంధీరోడ్డు, పూలమార్కెట్, చిన్నబజారువీధి, టికె.స్ట్రీట్, తిలక్‌రోడ్డు, కార్పొరేషన్ కార్యాలయం, ఇందిరా ప్రియదర్శిని మార్కెట్, లీలామహల్, సరోజనిదేవిరోడ్డు, జ్యోతి థియేటర్ సర్కిల్, బాలాజీకాలనీ, ప్రకాశంరోడ్డు, ఎంఆర్‌పల్లి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, టివిఎస్ షోరూం, లక్ష్మీపురం సర్కిల్, అన్నారావుసర్కిల్, కెటి రోడ్డు, అక్కారంపల్లి రోడ్డు, ఇస్కాన్‌మార్గం, భవానీనగర్, వివిమహల్‌రోడ్డు తదితర ప్రాంతాల వద్ద రకరకాల పుష్పాలతో రూపొందించిన బొకేలను విక్రయాలు సాగించారు.












ప్రజాశక్తి ఎడిషన్ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ప్రారంభిస్తున్న సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి ఎ.పుల్లయ్య ఈ సభలో తిరుపతి ఎడిషన్ మేనేజర్ పాల్గొని ప్రసంగించారు.

'సైకిల్'పై సుబ్రమణ్యంరెడ్డి మోజు..!

చంద్రబాబునాయుడుతో మంతనాలు
త్వరలో పార్టీ తీర్థం
35 ఏళ్ల ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు


ముఖ్యమంత్రి చంద్రబాబుతో సుబ్రమణ్యం మంతనాలు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

ఓడలు బండ్లు అవుతాయని, బండ్లు ఓడలవుతాయని అనే నానుడి మరో సారి రుజువు అవుతోంది. రాజకీయంలోకి ప్రవేశించింది మొదలు.. టిడిపిపైన దాని విధానాలపైన ఎల్లప్పుడూ విమర్శల బాణాలు సందించే మాజీ జెడ్పి ఛైర్మన్ సుబ్రమణ్యంరెడ్డి ఏకంగా ఆ పార్టీ పంచనే చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. త్వరలో పార్టీ కండువా కప్పుకునేందుకు అన్ని ప్రయత్నాలూ సాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలుసుకుని మంతనాలు జరిపారు. ఇక పార్టీ కండువా కప్పుకోవడమే మిగిలింది.

32 ఏళ్లుగా రాజకీయంలో..

కుప్పం నియోజక వర్గం రాజకీయాల్లో సుబ్రమణ్యంరెడ్డి తనదైన ముద్ర వేసుకున్నారు. శాంతీపురం మండలంలో శివరామాపురం గ్రామ పంచాయతీకి ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రాంతంలో రెండుసార్లు సర్పంచుగా విజయం సాధించారు. తరువాత మండల స్థాయి నాయకుడిగా ఎదిగారు. ముఖ్యమంత్రి నియోజక వర్గంలో టిడిపికి కంచుకోటగా ఉన్న ఐదు మండలాల్లో సుబ్రమణ్యంరెడ్డి కలకలం సృష్టించారు. మొదటి సారి 2004 జిల్లా పరిషత్ ఎన్నికల్లో టిడిపి ఖాతా నుంచి శాంతీపురాన్ని తప్పించారు. అక్కడి జెడ్పిటిసి స్థానాన్ని కైవశం చేసుకున్నారు. ఇది అప్పట్లో పెద్ద సంచలనమే అయ్యింది. కుప్పం నియోజక వర్గంలో ఇలా ఒక స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కడంతో సుబ్రమణ్యారెడ్డిపై ఆపార్టీకి ఆశలు చిగురించాయి. దీని ప్రతిఫలంగా రాజశేఖర్‌రెడ్డి అప్పుడు సుబ్రమణ్యంరెడ్డికి జెడ్పి ఛైర్మెన్‌గా అవకాశం కల్పించారు.

టిడిపిపై ఎప్పుడూ పోరాటమే

సుబ్రమణ్యంరెడ్డి రాజకీయాల్లోకి వచ్చిన మొదలు టిడిపిపైన ఎప్పుడూ విమర్శలు గుప్పిస్తూనే ఉండేవారు. ప్రతి సమావేశంలోనూ చంద్రబాబు నాయుడుపై విమర్శనాస్త్రాలు సందించేవారు. గత అసెంబ్లీ ఎన్నికలు తప్పిస్తే అంతక ముందు మూడు ఎన్నికల్లో కుప్పంలో నియోజకవర్గంలో చంద్రబాబుకు ప్రత్యర్థిగా నిలబడ్డారు. గెలవనని తెలిసినా పార్టీ ఆదేశాల మేరకు నిలబడి పోటీ చేసే వారు. దీంతో రాష్ట్రంలోనే చంద్రబాబు ప్రత్యర్థిగా సుబ్రమణ్యంరెడ్డికి గుర్తింపుంది.

వైసిపిలో ప్రాధాన్యం లేక..

అటు కాంగ్రెస్‌పార్టీలో, ఇటు వైఎస్‌రాజశేఖర్‌రెడ్డికి మంచి ఆప్తుడిగా ఉన్న సుబ్రమణ్యం రెడ్డి వైఎస్ జగన్ పార్టీ పెట్టగానే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అంతేకాకుండా జెడ్పి ఛైర్మెన్ పదవికికూడా రాజీనామా చేసి వైసిపి వైపు చేరారు. అయితే వైసిపిలో ఈయనకు తగిన ప్రాధాన్యత లేకుండా పోయింది. ఎప్పుడూ చంద్రబాబుపై పోటీ చేసే సుబ్రమణ్యం రెడ్డికి గత ఎన్నికల్లో అవకాశం ఇవ్వలేదు. చంద్రమౌళికి టిక్కెట్ ఇచ్చారు. అప్పటి నుంచి వైసిపిలో తనకు ఆదరణ లేకుండా పోయిందని సుబ్రమణ్యంరెడ్డి కార్యకర్తలకు చెబుతూ వచ్చేవారు. ఇటీవల కాలంలో కార్యక్రమాలకు కూడా వైసిపి సుబ్రమణ్యంరెడ్డిని దూరంగా పెడుతూ వస్తోందని, తాను పార్టీలో ఉండబోనని డిసెంబర్ 3వ తేదీన కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి వైసిపికి రాజీనామా చేశారు.

మున్సిపల్ ఛైర్మన్ కుర్చీపై గురి

సుబ్రమణ్యం రెడ్డి టిడిపిలోకి చేరడం వెనుక మున్సిపల్ ఛైర్మెన్‌పై ఆశలు కూడా ఉన్నాయని ఆయన అనుచరులు చెబుతున్నారు. త్వరలో కుప్పాన్ని మున్సిపాలిటీగా చేయనున్న విషయం విధితమే. టిడిపి తరపున పోటీ చేసి మున్సిపల్ ఛైర్మెన్‌గా అవకాశం దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారని నియోజక వర్గంలో జోరుగా చర్చ సాగుతోంది. బాణాలు ఎక్కుపెట్టి, విమర్శలు గుప్పించే రాజకీయంలో ఎవరికీ శాశ్వత మిత్రులు గానీ, శతృవులు గానీ ఉండబోరంటే ఇదేనేమో మరి. 2004 శాంతిపురం మండలంలో ఎన్నికయ్యాడు. పార్టీ ఆదేశానుసారం జెడ్ 32 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో అనుభవం ఉంది. కాంగ్రెస్ తరపున శివరామపురంలో సర్పంచుగా మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. జడ్పి ఛైర్మెన్‌గా 2006లో శాంతిపురం శివరామ పురం రెండు సార్లు సర్పంచుగా పని చేశారు. 35 సంవత్సరాల రాజకీయ జీవితం ఉంది. సింగిల్ విండో డైరెక్టర్‌గా జిల్లా పార్టీలోకి వచ్చారు. చంద్రమౌళి పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్నప్పుడు మూడు సార్లు చంద్రబాబు నాయుడుపై ప్రతి పక్ష నాయకుడిగా పని చేశారు.

'జన్మభూమి'ని విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రజాశక్తి-తవణంపల్లి

జనవరి 2 నుండి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఇఒ శంకరయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ప్రభుత్వ,. ప్రయివేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక, వకృత్వపు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఒక్కో అశంపై ప్రాధన్యత ఉంటుందన్నారు. ఇందులో 5 వ తేది వికాసం అనే అంశానికి అధిక ప్రాధన్యత ఉంటుందన్నారు.

గుడిపాల: జనవరి 2 వతేది నుండి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ మల్లికార్జున, ఎంఇఒ రామ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి జన్మభూమి నిర్వహణపై పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన్నతంభి, సుబరమతి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: ఈనెల 2 వ తేదినుండి జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఇఒ జయప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ జయప్రకాష్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక, వకృత్వపు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు ఒక్కో అశంపై ప్రాధన్యత ఉంటుందన్నారు.రాబోవు రెండు సంవత్సరాల్లో విద్యాభివృద్ధికి ఏయే కార్యక్రమాలు నిర్వహించాలనే అంశాలు గ్రామ సభల్లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు పాల్గొన్నారు

కెవిపిఎస్ మండల కన్వీనర్‌గా నంబికరాజ్

ప్రజాశక్తి-గుడిపాల


కెవిపిఎస్ మండల కన్వీనర్ నంబికరాజ్

కుల వివక్ష పోరాట సమితి మండల కన్వి నర్‌గా యం.నంబికరాజ్ ను ఎన్నుకున్నట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్.సురేంద్ర నాథ్ తెలిపారు. ఆదివారం మండ లంలోని వసంతాపురం లో కెవిపిఎస్ మండల శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కన్వినర్‌గా యం. నంబికరాజ్(పాపిశెట్టిపల్లి), కో కన్వీనర్‌గా ధనంజయులు (కమ్మతిమ్మాపల్లి), ఆంనదబాబు (చలిచీమపల్లి), మహాదేవి (వసంతాపురం), నవీన్‌కుమార్ (నరహరిపేట)లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండల పూర్తి కమిటీని త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసిల సమస్యపై నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకకు ఆలయాలు ముస్తాబు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

2018 నూతన సంవత్సర వేడుకలకు ఆలయాలు, చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మండల కేంద్రంలో ముత్యాలమ్మ ఆలయంలో చల్లువ పందిళు , విద్యుత్ దీపాలతో ఆలకరించారు. అలాగే మొగిలీశ్వరస్వామి, బోయకొండగంగమ్మ, నలగాంపల్లి దేవకొండ ఆలయాల్లో, అన్నీ గ్రామాల్లో చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

కార్మికుల సంక్షేమ నిధులు తరలిస్తే పోరు తప్పదు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి

భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం తరలిస్తే పోరు తప్పదని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో నియోజక వర్గ భవన నిర్మాణ కార్మికులు సమావేశం రవి, జయరాం మొదలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని ఆనాటి నుండి నుండి భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ నిధులు కార్మికులు అందించడంతో ప్రభుత్వాలు నిర్లక్ష్యం గా వ్యవహరించడాన్ని తీవ్రంగా విమర్శించారు. 55 సంవత్సలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అన్యాయం జరిగితే ఊరుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజన్, నాయకులు మారి, గోపినాధ్, విజయకుమార్, ఉమాపతి, గజేంద్రబాబు, బాలాజీ రావు, క్రిష్ణమూర్తి, కొదండయ్య, సంతోష్, కొదండరెడ్డి, పోన్నుస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్

ఫ్యాన్స్ సందడి
చిత్తూరులో ఆనందోత్సాహాల మధ్య ర్యాలీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

రాజకీయాల్లోకి వచ్చేది నేడో.. రేపో అంటూ ఊరిస్తూ వచ్చిన తమళ సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ ప్రకటించడంతో ఆయన అభిమానుల్లో సందడి నెలకొంది. తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ సంకేతాలు పంపడంతో చిత్తూరులోని రజనీకాంత్ అభిమానులు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న చిత్తూరులో తమిళ ప్రభావం ఎక్కువగా ఉంది. రజనీ రాజకీయాల్లోకి వస్తానంటూ ప్రకటన చేయడంతో ఆయన అభిమానులు స్థానిక గాంధీ విగ్రహం ఎదుట టపాకాయలు కాల్చి పండగ చేసుకున్నారు. ఈ సందర్భంగా రజనీకాంత్ అభిమాన సంఘం నాయకులు బుల్లెట్ అప్పు మాట్లాడుతూ తమిళనాడు ప్రజలు, అభిమానులు రజనీ కోసం ఎదురు చూస్తున్నారని సూపర్‌స్టార్ ప్రకటనతో తమిళ రాజకీయాల్లో మార్పులు సంభవిస్తాయన్నారు. రానున్న ఎన్నికల్లో రజనీకాంత్ తమిళనాడులో పోటీ చేస్తారని తెలిపారు. ఇటీవల తమిళనాడు ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని, మిగిలిన రాష్ట్రాలకు తమిళ రాజకీయాలు హాస్యంగా కనిపిస్తున్నాయన్నారు. వీటన్నింటినీ సూపర్‌స్టార్ తరిమికొట్టాలన్నారు.


ర్యాలీ చేస్తున్న రజనీకాంత్ అభిమానులు

నేడు 'ప్రజావాణి' రద్దు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని జన్మభూమి సభల కారణంగా తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు జనవరి 2వ తేది నుండీ ప్రారంభం కానున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు సన్నద్ధం కావాల్సి ఉన్నందున రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రాకుండా స్థానికంగా నిర్వహించే జన్మభూమి సభల్లో తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

భక్తులతో పోటెత్తిన బోయకొండ గంగమ్మ ఆలయం


భక్తులతో నిండిన గంగమ్మ ఆలయం

ప్రజాశక్తి-చౌడేపల్లి

ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. కొండదినం కావడంతో అమ్మవారి దర్శనానికి ఉభయ తెలుగురాష్ట్రాల నుండేకాకుంగా కర్ణాటక, తమిలనాడు, మహరాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రద్ధీ అధికం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో గంటత తరబడి వేచియున్నారు. ఇక్కడ వచ్చిన భక్తులకు ఆలయ ఈఓ రమణమ్మ సౌకర్యాలు కల్పించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జైన్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జైన్ ప్రార్థనా మందిరంలో నిర్వహించిన ఉచిత కంటివైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా కళ్ళ పరీక్షలు చేశారు. 67 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. అపరేషన్‌కు ఎంపికైన వారికి ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించనున్నట్లు జైన్‌సంఘం అధ్యక్షులు సుబాష్ జైన్ తెలిపారు.

'జన్మభూమి- మా ఊరు'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి

జనవరి 2 నుంచి ప్రభుత్వం ప్రారంభించనున్న 5వ విడుత జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ కోరారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుగుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 2 నుంచి 11 వరకు తిరుపతి నగరంలోని 50 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ళు, డ్వాక్రా రుణాలు, ప్రభుత్వ పథకాల అమలుపై జన్మభూమి సభల్లో చర్చించనున్నట్లు చెప్పారు. ఫిర్యాదులనూ స్వీకరించి అర్జీదారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 2 వ తేదీన తిమ్మినాయుడుపాళెం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆయా వార్డులకు జన్మభూమి కార్యక్రమ కో ఆర్డినేటర్లను నియమించి, ఏర్పాట్లను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, రాష్ట్ర నాయకులు డా॥ ఆర్ సుధారాణి, సిపాయిసుబ్రమణ్యం, నాయకులు సూరా సుధాకర్‌రెడ్డి, దంపూరిభాస్కర్, మన్నెం శ్రీనివాసులు, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

పండగలా 'జన్మభూమి' నిర్వహించాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జనవరి 2వ తేది నుండి నిర్వహించే 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహించాలని కలెక్టర్ ప్రద్యుమ్న అన్నారు. జన్మభూమిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9వ తేదిన ముఖ్యమంత్రి కుప్పం వస్తున్నారని కుప్పానికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జనవరి 26వ తేదిన నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి-2 చంద్రమౌళి, సిపిఒ భాస్కర్‌శర్మ తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గుంతలమయంగా వీధులు



గుంతలమయంగా రోడ్లు

ప్రజాశక్తి-రేణిగుంట : టిడిపి పాలనలోనే అభివృద్ధి జరిగిందని ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలోని బుగ్గవీధి, పోస్టాఫీసు వీధి, బస్టాండు ప్రాంతాల్లో రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్ ఇంటి ముందు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారడంతో వృద్ధులు, పిల్లలు కిందపడి గాయాలైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అధికారులకు, ప్రజాప్రతినిధులను ఇవి కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతో, మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్‌వియులో నిలిచిపోయిన డ్రెయినేజీ పనులు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో దూరవిద్యా కేంద్రంలో డ్రైనేజీ పనులు అర్ధాతరంగా నిలిచిపోయ్యాయి. యుజిసి నిబంధనల మేరకు జిల్లాకు మాత్రమే పరిమితమైన దూరవిద్య సేవలు నోటిఫికేషన్ విడుదల, పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దూరవిద్య కేంద్రానికి పూర్తిస్థాయి డైరెక్టర్ లేకపోవడం, ఎలాంటి ఆర్థిక విషయాలు కూడా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం వంటి విషయాల వలన ఈ కేంద్రం మరుగునపడుతోంది. ఒకప్పుడు ఎస్వీయూకు ప్రధాన ఆర్థిక వనరుగా ఎన్నో కోట్ల రూపాయలను వర్శిటీకి అందించింది. అటువంటి దూరవిద్యా కేంద్రం ప్రస్తుతం డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ (డిడిఇ) కోర్సులను తరగతులకు ఎస్వీయూ ఉన్నతాధికారులు కేటాయించారు. ప్రతిరోజూ డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులు వందల సంఖ్యలో ఇక్కడ తరగతులకు హాజరవుతున్నారు. అయితే గత రెండు నెలలుగా డిడిఇ కేంద్రం ఎదురుగా డ్రైనేజీ కాలువలను త్రవ్వారు. అయితే ఇప్పటి వరకు వాటిని పూడ్చకుండా అధికారులు, కాంట్రాక్టర్లు నానబెడుతున్నారు. కాంట్రాక్టర్లు బిల్లులు కాలేదని, ఉన్నతాధికారులు పనులు సక్రమంగా చేయలేదని ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం తప్ప పనులు ముగించడంలో తాత్సర్యం వహిస్తున్నారు. విద్యార్థులు సమస్యలను పరిష్కరించడంలో ఉన్నతాధికారులు ఎల్లప్పుడు ముందుంటారని సదస్సులలో చెప్పడం కాదని, చేసి చూపాలని విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. దూరవిద్య కేంద్రంలో పనిచేసే అధికారులు, డ్యూయల్ డిగ్రి విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకులకు, డిడిఇలోని ఇతర పనులకోసం వచ్చే విద్యార్థులకు ఈ డ్రైనేజీ బాగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని వారు వాపోతున్నారు. ఇటీవలే ఒక విశ్రాంతి చెందిన మాస్టారు డ్యూయల్ డిగ్రీ విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి ఈ గుంతను దాటుతూ కాలుజారి పడిపోవడం జరిగింది. ఇలా రోజుకు ఒకరు ఈ డ్రైనేజీని దాటడంలో కాలుజారడం జరుగుతోంది. ఇప్పటికైనా వర్శిటీ ఉన్నతాధికారులు డిడిఇ కేంద్రం వద్ద ఉన్న డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని లేనిపక్షంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

శ్రీచైతన్య యాత్ర ప్రారంభం





అలిపిరి పాదాల వద్ద శ్రీచైతన్య రథయాత్ర

ప్రజాశక్తి-తిరుపతి సిటి

టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీచైతన్య రథయాత్ర ఆదివారం తిరుపతి నగరంలో ప్రారంభమయింది. స్థానిక అలిపిరి పాదాలమండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి రధాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిని టిడిపి జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని, తిరుపతి ఎంఎల్‌ఏ సుగుణమ్మ, తుడా ఛైర్మన్ జి.నరసింహయాదవ్ మాట్లాడుతూ తిరుపతి నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర అమరావతి వరకు సాగుతుందన్నారు. ఈ యాత్రను ప్రతి ఒకరు జయప్రదం చేయాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర రుయా హాస్పటల్, స్విమ్స్ సర్కిల్, జ్యోతిథియేటర్, క్రైమ్ స్టేషన్ మీదగా మహతి వద్దనున్న ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సాగింది. టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. శ్రీచైతన్య రథయాత్ర అక్కడ నుంచి అమరావతికి బయలుదేరి వెళ్లింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి దొరబాబు, డాక్టరు రాళ్లపల్లి సుధారాణి, దంపూరి భాస్కర్, మన్యం శ్రీనివాసులు, ఆర్‌సి మునికృష్ణ, నీలం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎమ్మెల్యే

విద్యుదాఘాతంతో యువకునికి గాయాలు



గాయపడ్డ ముజాహిద్

రొంపిచెర్ల:

విద్యుత్‌షాక్‌తో ఒక్కరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన రొంపిచెర్ల గ్రామ పంచయాతీలో ఆదివారం చోటుచేసుకుంది. బొమయ్యగారిపల్లె గ్రామం, సర్వర్‌పేటకు చెందిన ఉస్మాన్‌అలి 2వ కుమారుడు ముజాహిద్(చోటు)(19) కరెంటు మెకానిక్‌గా పని చేస్తున్నాడు. సంత బజారు వీధిలో మేడపై ఇన్వర్టర్‌ను మరమత్తు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురైయ్యాడు. ఈ ప్రమాదంలో మేడపై నుంచి కిందపడ్డ ముజాహిద్‌కు ఒక కాలు విరిగింది. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. పది సంవత్సరాల క్రితం ఉస్మాన్‌అలి మొదటి కుమారుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. ఇప్పుడు రెండవ కుమారుడు కూడా విద్యుత్‌షాక్ కొట్టి తీవ్ర గాయాల పాలవ్వడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు

రొంపిచెర్ల: మండల కేంద్రంలోని స్థానిక స్టేట్‌బ్యాంక్ మలుపులో రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఇద్దరు తీవ్ర గాయాలపాలైన్నారు. రొంపిచెర్ల మండలం మోటుమల్లెల గ్రామానికి చెందిన నాగేశ్వరయ్య కుమారుడు సుబ్రమణ్యం(28), అతని స్నేహితుడితో కలిసి స్వగ్రామానికి బయల్దేరి వెలుతూ మార్గం మధ్యలోని స్టేట్ బ్యాంక్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఆపాడు. అయితే అదే సమయంలో రొంపిచెర్ల గ్రామం జెండామాను వీధికి చెందిన సర్దార్ కుమారుడు సద్దామ్ మలపు తిరుగుతూ ఎదురుగా నిల్చున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో సద్దామ్ ముక్కుకు తీవ్ర గాయమైంది. అలాగే సుబ్రమణ్యంకు బలమైన గాయాలు అయ్యాయి. సద్దామ్‌ను తిరుపతి రుయాకు తరలించినట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల బాలాజీనగర్ ముందు ఔటర్ రింగ్ రోడ్డులో ద్విచక్రవాహనంపై వెలుతున్న యువకుడిని కర్ణాటకకు చెందిన కారు అతి వేగంగా ఢీ కొనడంతో యువకుడి కుడి కాలు విరిగి పోయింది.దీంతో స్థానికులు హుటా హుటీన తిరుమల అశ్వినీ అసుపత్రికి తరలించారు.ప్రధమ చికిత్స అనంతరం యువకుడిని తిరుపతి రుయా అసుపత్రికి తరలించారు. యువకుడు తిరుమల భాలాజీనగర్‌కు చెందిన చిన్నయ్య కుమారుడని తిరుపతికి వెళ్ళే సమయంలో వేగంగా కారు ఢీకొన్నదని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పిల్లలకు ప్రత్యేక శిక్షణ అవసరం

ప్రజాశక్తి-నింద్ర: ప్రత్యేక ప్రతిభావంతులను అధికారులు సాధారణ పాఠశాలలో శుక్రవారం చేర్పించారు. పాఠశాల నుండి ఇద్దరు పిల్లలను, నగరి భవిత కేంద్రం నుండి ఇద్దరు పిల్లలను, విజయపురం నాన్ భవిత కేంద్రం నుండి ఒక్కరిని సాధారణ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం రాజు, సహిత ఉపాధ్యాయులు వెంకటేశులు, నాగరాజు, అన్బు, శివకుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతే నిజమైన దేశభక్తుడు: విసి

ప్రజాశక్తి-తిరుపతిసిటి ప్రతి ఒకరికి అన్నం పెడుతున్న రైతే నిజమైన దేశభక్తుడని ఎస్‌వియు విసి దామోదరం తెలిపారు. స్థానిక జీవకోనలోని విశ్వం హైస్కూల్‌లో ఏపి యూనివర్శిల్ డ్యాన్స్ రికార్డ్స్ హిడెన్ ఐడెత్ వారి ఆధ్వర్యంలో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు కోసం ఆదివారం భరతనాట్యప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఎస్‌వియులో ఎక్స్‌ట్రా కరికులంలో ఫైన్ ఆర్ట్స్‌ను పెడుతున్నామని, దానిని రెగ్యులర్ కోర్సులుగా సిలబస్‌లు తయారు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం 30 మంది నృత్యకళాకారులచే భరతనాట్య ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏ సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహయాదవ్, టిటిడి స్పెషల్ ఆఫీసర్ ముక్తేశ్వరరావు, దేంద్రఫిల్లై, విశ్వనాథ్‌రెడ్డి, సుజనయాదవ్, రంజిత్‌కుమార్, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి నోచని బిటిఆర్ కాలనీ

కాల్వలు, రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుపతి అర్బన్ శెట్టిపల్లి పంచాయతీలో బిటిఆర్ కాలనీ ఏళ్లు గడిచినా అభివృద్ధిలో మాత్రం వెనుకంజలో ఉంది. పాలకులు మారుతున్న ఇక్కడి ప్రజల సమస్యలు తీర్చేవారు లేరు. వార్డు సభ్యుల సమావేశంలోనూ, గ్రామ సభల్లోనూ, జన్మభూమి సభలోనూ ప్రజలు అర్జీలు ఇచ్చినా అవి బుట్టదాఖలయ్యాయే తప్ప ఏనాయకుడు పట్టించుకోలేదు. కాలనీ పునాది పడినప్పటి నుంచి నేటి వరకు ప్రజలు ఇక్కట్లతోనే జీవిస్తున్నారు. ఎన్నికలప్పుడు ఓటు వేయండి రోడ్లు, కాల్వలు వేస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాటలు నెరవేర్చడం లేదని ప్రజలు వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఆంబులెన్స్‌లు కూడా రాలేని రోడ్లు మావని ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు కూడా సరిగా పనిచేయడం లేదు. తాగునీటికి చిన్నపాటియుద్ధాలు చేయాల్సిన పరిస్థితి


ప్రధాన కాల్వలో పూడిక తీయలేదు



ప్రదాన సమస్యలపై పాలకులకు ఎన్నోసార్లు వినతలిచ్చాం. పాలకమండలి పదవీకాలం పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు ప్రధాన సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు. సమస్యనలు ఎవరకి చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజలను చైతన్యంపరచి త్వరలోనే బిటిఆర్ కాలనీ సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలుస్తాం.

- వేణుగోపాల్, సిపిఎం పంచాయతీ కార్యదర్శి

ఉన్నతాధికారులు స్పందించాలి



17సంవత్సరాలుగా ఇక్కడ నివాసముంటున్నాము. ఎన్నికలప్పుడు రోడ్లువేస్తాం... కాల్వ లు నిర్మిస్తామంటూ వస్తారు. కానీ హామీలు నెరవేర్చరు. రెండు సంవత్సరాల మునుపు చెంచమ్మకు గుండెపోటు వచ్చింది. 108 ఫోన్ చేశాం. కానీ రోడ్లు బాగులేక ప్రధాన దారిలో నిలిపేశారు. చెంచమ్మను 108 వద్దకు తీసుకుపోతుండగానే ప్రాణాలు వదిలేసింది. ఇలాంటి పరిస్థితలు మద్య బతుకుతున్నాం. జిల్లా కలెక్టర్ స్పందించి మా సమస్యలు తీర్చాలి. **- డి.బాబూ బాయ్, స్థానికుడు**

స్కూల్ పిల్లలు, వృద్ధులకు ఇబ్బందులు

ఇన్ని సంంవత్సరాలుగా రోడ్లు, కాల్వల నిర్మాణాల కోసం ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగాం. కానీ ఏఒక్క సమస్యను పరిష్కరించలేదు.



రోడ్లు సరిగా లేకపోవడంతో పిల్లలు , వృద్ధులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలి.

- నాగమణి, స్థానికురాలు

మద్యంతో ప్రభుత్వం ముందుకు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అర్ధరాత్రి వరకు బార్లు తెరిచి ఉంచి తాగుబోతల ఆదాయంతో ప్రభుత్వం బతకడం దౌర్భాగ్యమని సిపిఐ నగర కార్యదర్శి చిన్నం పెంచులయ్య ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాత్రి పదిగంటలకు మూసేయాల్సిన వైన్‌షాపులను అర్ధరాత్రి వరకు నడుపుకోవాలని ప్రభుత్వమే ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. అర్ధరాత్రి పోలీసులను ఉసిగొల్పి తాగి బయటకు వస్తున్న వారి నుంచి అపరాధం వసూలు చేయాలని పురమాయించడం చూస్తే మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడిపంచాలని చూస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి బార్లు, వైన్ షాపులు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శివారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జిల్లాకు చెందిన కె.శివారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో గుంటూరులో జరిగిన ఎఐఎస్ఎఫ్ 47వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన పలువురు ఎంపికయ్యారు. ఇందులో శశికుమార్, బండి చలపతి, దామోదరం, ఉదయ్, విష్ణు, మురళీ, పవిత్ర ఉన్నారు. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన వారిని పలువురు అభినందించారు.

తుడా చైర్మన్‌చే క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

చెన్నకేశవ జ్యోతిష్యాలయం రూపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను తుడా చైర్మన్ జి.నరసింహయాదవ్ ఆవిష్కరించారు. స్థానిక తుడా కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనంతవీధికి చెందిన చక్రధర్ సిద్ధాంతి తెలుగు క్యాలెండరును సమర్ధవంతంగా తీర్చిద్దారన్నారు. సామాన్యులకు సైతం ఈ క్యాలెండర్ ద్వారా తిథి, వార, నక్షత్ర, రాశి, గోచార ఫలములు తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, తిరుమలయ్యదేవా, సుధాకర్‌రెడ్డి, మహేష్‌యాదవ్, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



పార్మా-డీ విద్యార్థుల వినూత్న నిరసన

ప్రజాశక్తి-తిరుపతి సిటి

డాక్టర్ ఆప్ ఫార్మశీ విద్యార్థులు మోకాల్లపై కూర్చొని వినూత్న రీతిలో ఆదివారం నిరసన తెలియజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత ఐదు రోజులుగా విద్యార్థులు రిలే నిరాహారదీక్ష చేపడుతున్న విషయం విధతమే. స్తానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసనుద్దేశించి ఆ సంఘం నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ 2008లో డాక్టర్ ఆఫ్ పార్మశీ కోర్సును ప్రవేశపెట్టిన ప్రభుత్వం, ఆ కోర్సు పూర్తి చేసిన వారికి ఉపాధి కల్పించడంలో నిమ్మకునీరెత్తినట్లు ఉండడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి మా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నేడు గ్రీవెన్స్ డే రద్దు : సబ్‌కలెక్టరు

ప్రజాశక్తి-తిరుపతి సిటి జన్మభూమి- మాఊరు 5వ విడత కార్యక్రమంలో జిల్లాలో ఈ నెల 2 నుంచి 11వ తేది వరకు ఉండడంతో జనవరి ఒకటిన, 8న గ్రీవెన్స్ డేను రద్దు చేసినట్లు సబ్‌కలెక్టరు నిషాంత్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జన్మభూమి ఉన్నందును గ్రీవెన్స్‌డేను రద్దు చేయడం జరిగిందని, 2 నుంచి 11వ తేది వరకు జరిగే జన్మభూమి కార్యక్రమాలోల అన్ని శాఖల అధికారులు పంచాయతీల్లో సమావేశాలు నిర్వహిస్తారని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిఎఫ్ సొమ్ము వెంటనే చెల్లించాలి: ఎంఎల్‌సి

ప్రజాశక్తి-తిరుపతి సిటి జిల్లాలో, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ పిఎఫ్‌లోన్లు రిటైర్డు ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్ సొమ్ములు వెంటనే చెల్లించాలని పట్టభద్రుల ఎంఎల్‌సి యండపల్లి శ్రీనివాసుల రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు. రిటైర్డు ఉద్యోగులకు పిఎఫ్ సొమ్ములను రాష్ట్ర ట్రెజరరీ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగులు లోన్లు మంజూరు రెండు నెలలుగా జరగలేదని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయమై జడ్‌పి ఏవోను సంప్రదిసేఉ్తె సుమారు 7 కోట్ల 50 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని, ట్రెజరీ అనుమతి లేదని చెప్పడం బాదాకరమన్నారు. రాష్ట్ర ఖజానాశాఖాధికారులు వెంటనే ఆర్థిక ఆంక్షలు ఎత్తేసి పిఎఫ్ సొమ్ములు చెల్లించడానికి అనుమతులు ఇవ్వాలని డిమాండు చేశారు.

జగన్ హామీ హర్షనీయం

సిపిఎస్ రద్దు చేఆస్తమని వైఎస్‌ఆర్‌సిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడం హర్షనీయమని ఎంఎల్‌సి యండపల్లి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగులకు అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకు ఉద్యమాలు ఉధృతం సాగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో జగన్ అధికారంలోకి వస్తే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇవ్వడం హర్షనీయమని, జగన్ ప్రకటనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్విమ్స్ ఓపీ వివరాలు



టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ ఓపి వివరాలు. ఓపి సమయం ఉ॥7 నుంచి 11గంటల వరకు, ప్రతి ఆదివారం ఓపికి సెలవు దినం.

గది నెంబరు	విభాగం పేరు	ఓపి రోజు
11	రక్తనమునాలు సేకరణ కేంద్రం	ప్రతి రోజు
16, 17	సీటీ సర్జరీ	ప్రతి రోజు
18, 19	కార్డియాలజీ(గుండె వ్యాధులు)	ప్రతి రోజు
21, 22, 23	న్యూరాలజీ	ప్రతి రోజు
25, 26	మెడిసిన్	ప్రతి రోజు
29	హెమటాలజీ	ప్రతి రోజు
35,36,37	నెఫ్రాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39, 40	ఎండోక్రినాలజీ	ప్రతిరోజు
41	సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ	ప్రతి రోజు
27, 28	న్యూరో సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	జనరల్ సర్జరీ, రుమటాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39	ప్లాస్టిక్ సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	సర్జికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
32	మెడికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
28	రేడియేషన్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం

ప్రత్యేక ఓపి సేవలు

32	బ్రెస్ట్ క్లినిక్	సోమవారం
25, 26	చెస్ట్ క్లినిక్	సోమ, శనివారం
39, 40	జువైనెల్ డయాబెటిక్ క్లినిక్	ప్రతి నెల రెండో శనివారం
39, 40	ఎండోక్రినాలజీ	మంగళవారం
25, 26	రుమటాలజీ క్లినిక్	మంగళ, గురు, శనివారం
39, 40	మాస్టర్ హెల్త్ చెకప్	ప్రతి రోజు

సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు ప్రత్యేక ఓపి సేవలు

18, 19	కార్డియాలజీ	ప్రతి రోజు

ఆదివారం ఉచిత ఓపి సేవలు

39, 40	డయాబెటిక్	పతి నెల రెండో ఆదివారం
21, 22	ఎపిలెప్సీ	ప్రతి నెల మూడో ఆదివారం
18, 19	హైపర్‌టెన్షన్ క్లినిక్	ప్రతి నెల నాల్గో ఆదివారం

శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల అనుబంధంగా....

స్విమ్స్ ఓపిడి విభాగంలో ...

(దంత వైద్యం, ఊపిరితిత్తుల వ్యాధులు, టిబి, శ్వాసకోశవ్యాధులు, స్పీచ్ థెరపీ) ప్రతి రోజు.

300 పడకల శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాలలో....

మెడిసన్ నాల్గో యూనిట్	సోమ, బుధ, శుక్రవారం.
స్త్రీ వ్యాధులు, ప్రసూతి వైద్య విభాగం	ప్రతి రోజు
ఈఎన్‌టి(చెవి, ముక్కు, గొంతు)	ప్రతి రోజు
డెర్మటాలజీ(చర్మవ్యాధుల విభాగం)	ప్రతి రోజు
పిడియాట్రీ (చిన్నపిల్ల వైద్య విభాగం)	ప్రతి రోజు
సైకియాట్రీ (మానసిక వైద్య విభాగం)	ప్రతి రోజు

స్విమ్స్ టెలిఫోన్ ఎక్సేంజ్(పిబిఎక్స్) - 0877 2287777
స్విమ్స్ క్యాజువాలిటీ నెంబరు-0877 2288888, 0877 2286388
స్విమ్స్ రిసెప్షన్ నెంబరు - 0877 2287740

జగన్‌కు ఆత్మీయ వీడ్కోలు

అడుగడుగునా మహిళల దీవెనలు
రుణం తీర్చుకుంటానన్న జగన్
పాదయాత్ర చివరి రోజు భారీ స్పందన

ప్రజాశక్తి-తంబళ్ళపల్లె, మదనపల్లె రూరల్: మండలంలో మూడు రోజులుగా జరిగిన జగన్ ప్రజాసంకల్ప యాత్ర ఆదివారం తిమ్మయ్య ఇండ్లు వద్ద ముగిసింది. ఉదయం 8.45 గంటలకు మూలపల్లెమిట్ట నుండి పాదయాత్ర ఎర్రసానివారిపల్లె, దిగువ ముత్రవానిపల్లె, గజ్జలవారి పల్లెమిట్ట, ఎద్దులవారిపల్లె, గుట్టమీదపల్లె, మటం, కన్నెమడుగు, కె.రామిగానిపల్లె, రెడ్డివానిపల్లె, జోగివానిబురుజు మీదుగా తిమ్మఇండ్లు వరకు సాగింది. పాదయాత్రలో మహిళలు జగన్‌కు కర్పూర హారతులు, పూల మాలలు వేసి, పూల వర్షం కురిపించారు. దారి పొడవునా మహిళలు, రైతులు, చిన్నారులు జగన్‌తో పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఎర్రసానివారిపల్లె, ఎద్దులవారిపల్లె, కన్నెమడుగుకు చెందిన రైతులు హంద్రీ-నీవా పనులు జరగకపోవడంతో సాగుభూములు బీడుభూములుగా మారాయని అన్నారు. హంద్రీ-నీవా జలాలతో సాగునీటితో పాటు తాగునీటి సమస్య తీరుతుందని చెప్పడంతో దీనికి జగన్ స్పందించి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవాతో నియోజకవర్గంలోని చెరువులను నింపి సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. మహిళలు


జగన్ సన్మానిస్తున్న గొర్రెలమేకల సంఘం నాయకులు

మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ విముక్తులను చేసి స్వయం ఉపాధితో జీవించేలా తమను ఆదుకోవాలని కోరారు. తంబళ్ళపల్లెకు చెందిన పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలను ఇక్కడే స్థాపించడంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. జానపద కళాకారులను, చేతివృత్తిదారులను ఆదుకోవాలన్నారు. జోగివానిబురుజులో సంఘమిత్రుల ఉద్యోగులు క్రమబద్ధీకరించి, జీతాలు పెంచాలని కోరారు. రేణుమాకులపల్లె, ఎద్దులవారిపల్లెలకు చెందిన ముస్లిం సోదరులు మహిళలు జగన్‌కు సంఘీభావం తెలిపి మైనార్టీ రుణ సౌకర్యం కల్పించాలని, మహిళలకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వైసిపి ఉపాధ్యాయ సంఘనేతలు మూలపల్లె వద్ద జగన్‌కు ఘనంగా సన్మానించారు. జగన్ పాదయాత్రలో అందరికీ అభయమిస్తూ భవిష్యత్తు వైసిపిదేనని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి సమస్యను పరిష్కరించి నాటి రాజన్న పాలనను మైమరపించేలా పాలిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా జనాలు పాల్గొనడంతో మదనపల్లె-తంబళ్ళపల్లె ప్రధాన రహదారల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఆర్టీసీ బస్సులతో పాటు పలు వాహనాలు గంటల సేపు బారులు తీరాయి. సిఐ రుషికేశవ్, ఎస్ దిలీప్ కుమార్‌లు ట్రాఫిక్ క్లియర్ చేయడంతో పాదయాత్ర సాఫీగా సాగింది. పాదయాత్రలో ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజంపేట మాజీ ఎంఎల్ఎ అమరనాథరెడ్డి, జిల్లా కన్వీనర్ నారాయణస్వామి, ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటరమణారెడ్డి, మండల కన్వీనర్ తాళ్ళ చంద్రశేఖర్. రైతు విభాగం కన్వీనర్ కొండ్రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.


కార్యకర్తలు, అభిమానులతో సెల్ఫీ దిగుతున్న జగన్

ప్రాంగణ ఎంపికల్లో ఆరుగురు మిట్స్ విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: స్థానిక అంగళ్ళు సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు జస్ట్‌డైల్ కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఆరుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్ట్‌డైల్ కంపెనీ హైదరాబాద్ వారు నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికల్లో మెకానికల్, ఇసిఇ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి రూ.2.5లక్షల ప్యాకేజీ ఉంటుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, విభాగాధిపతులు, డీన్‌ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ రమాకాంత్, సీనియర్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె.సర్వన్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సంతోష్, పుష్పక్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

జన్మభూమిపై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-మదనపల్లె రూరల్: స్థానిక మండల కార్యాలయంలో జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి, మా ఊరు కార్యక్రమాలపై అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మీపతి, తహశీల్దార్ రంగస్వామిలు మాట్లాడుతూ పంచాయతీల్లో జరిగే జన్మభూమి, మా ఊరు కార్యక్రమాల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని తెలిపారు. ఫిర్యాదుల్లో వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులు తీర్చే సమస్యలు అయితే వాటిని వెంటనే మీ కోసంలో ఆన్‌లైన్ చేయాలన్నారు. మొట్టమొదటిగా మాలేపాడు, పెంచుపాడు, కోటవారిపల్లె, బొమ్మనచెరువు, సిటియం, కొత్తవారిపల్లె, పోతబోలు, కొండావారిపల్లె, వలసపల్లె, అంకిశెట్టిపల్లె, చీకలబైలు, వేంపల్లె, కోళ్ళబైలు, పొన్నూటిపాల్యం, బిసినికొండ, కొత్తపల్లె పంచయాతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో 11 రోజులు ఎప్పుడైనా అధికారులకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, మండలాధికారులు పాల్గొన్నారు.

సభా ప్రాంగణాన్ని పర్యవేక్షించిన పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-సదుం: ప్రజా సంకల్పయాత్రలో భాగంగా జగన్ సదుం మండలానికి రానున్న సందర్భంగా సదుం, చింతపర్తివారిపల్లె, పాలమంద గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని పుంగనూరు శాసన సభ్యులు, రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రను విజయవంతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని తమ అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలకాలన్నారు. తంబళ్ళపల్లె ఇన్‌ఛార్జ్ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్

ప్రజాశక్తి- మదనపల్లె రూరల్: ఆల్ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సౌత్ ఇండియన్ ఐరా అధ్యక్షులు వెంకన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వెంకన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ఐరా అధ్యక్షులు వెంకన్నబాబు, స్టేట్ జాయింట్ సెక్రటరీ సూర్యచంద్రల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఐరాను సబ్ డివిజన్ మండల కేంద్రంను కేటర్‌ను బలోపేతం చేద్దామన్నారు. అదే విధంగా జిల్లా అధ్యక్షుడు శివమూర్తి, స్టేట్ జాయింట్ సెక్రటరీ ప్రసాద్, మహిళా డివిజన్ విభాగం స్టేట్ సెక్రటరీ లత, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రాధాసురేష్‌ల ద్వారా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.


సబ్ కలెక్టర్‌కు ప్రమోషన్


సబ్ కలెక్టర్ వెట్రిసెల్విని ఘనంగా సన్మానిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ టైమ్‌స్కేల్ ప్రమోషన్ అందుకున్న సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది సబ్ కలెక్టర్ వెట్రిసెల్విని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎఇ సురేష్‌బాబు, శేషయ్య, కృష్ణమూర్తిలు మాట్లాడుతూ సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి 2014 బ్యాచ్ ఐఎఎస్ అధికారికి సీనియర్ టైమ్‌స్కేల్ ప్రమోషన్‌ను ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సిఎస్ 2900 జిఓ విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే మదనపల్లె డివిజన్ పరిధిలో సబ్‌కలెక్టర్ భూ సమస్యలను తదితర సమస్యలను పరిష్కరించి అటు ప్రజల మద్దతు, ఇటు ప్రభుత్వ నుంచి ప్రసంశలు అందుకున్న అధికారిగా మంచి స్థానాన్ని పొందారని తెలిపారు. పేదలపక్షపాతిగా సేవలు అందిస్తున్న సబ్ కలెక్టర్ మర్నెన్నో పదువులను అధిరోహించి పేదలకు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పిఆర్‌ఓ వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంథోత్సవం

ప్రజాశక్తి-మొలకలచెరువు: స్థానిక హజరత్‌మహబూబే సుబహాని దర్గా వద్ద ఉరుసును ఘనంగా నిర్వహించారు. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం శుక్రవారం దీపోత్సవంతో ప్రారంభమై ఆదివారం నాడు ఉరుసు కార్యక్రమాన్ని దర్గా ప్రెసిడెంట్ అగ్రహారం కాలేష, నిర్వహకులు మహ్మద్ ముక్తియార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉరుసు కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని అత్యంత వైభవంగా ఉరుసు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉరుసు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని సైతం ప్రజలకు అందించారు. స్థానిక హైవే రోడ్డులోని ఈ కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన గొప్ప కవ్వాలి పాటల పోటీలు సైతం ఖాధర్‌నజ, ఖమర్‌సుల్తానాల మధ్య జరుగుతుందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ ఉరుసు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



దళితుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-యర్రావారిపాల్యం: మండలంలోని దళిత, గిరిజనులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని సంబధిత మండలాధికారులకు కెవిపిఎస్ ఆధ్వర్యంలో అర్జీలు సమర్పించారు. జనవరి 2వ తేదీ జరిగే 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో యర్రావారిపాల్యం మండల దళితుల సమస్యలన్నిటినీ పరిష్కరించాలని చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి డి.వెంకటరమణ తెలిపారు. ఒక స్మశాన వాటిక స్థలం మినహాయించి గతంలో ఎంఆర్‌ఓ కార్యాలయంలో వినతులు ఇచ్చినా ఏ ఒక్క దళిత సమస్యలు పరిష్కరించిన పాపాన పోలేదని అన్నారు. భూమి సమస్యలు, పాస్‌బుక్కులు, భూ పంపిణీలో అవకతవకలు, భూరికార్డులు తారుమారు సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యారని తెలిపారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ పల్లెలకు సంబంధించి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సెక్రటరీ మారెళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ దళితులకు అందాల్సిన రేషన్ కార్డులు, పింఛన్లు, మరుగుదొడ్ల బిల్లులు, హౌసింగ్ బిల్లులు, ఉపాధి హామీ బిల్లుల చెల్లించాలన్నారు. వారి ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు, పాస్‌బుక్‌లు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. జన్మభూమి కార్యక్రమంలో సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఉద్యమాల చేపడతామన్నారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి పాటూరి రెడ్డప్ప, డివైఎఫ్ఐ నాయకులు అమరనాథ్, ఎస్.సురేంద్ర, జి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో 14 మంది ఆదిత్య కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: స్థానిక పుంగనూరు రోడ్డులోని ఆదిత్యా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన క్యాంపస్ సెలక్షన్లలో 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. అనంతరం కోలాబర కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల యజమాన్యం ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్లేస్‌మెంట ఆఫీసర్ శ్రీనివాసులు, ప్రదీప్, రెడ్డిశేఖర్, హెచ్‌ఓడిలు, వెంకట వరప్రసాద్, జగన్నాథ్‌రెడ్డి, భాస్కర్, విజయభాస్కర్‌నాయుడు, వేణుగోపాల్‌రెడ్డిలు అభినందించారు.


ఎంపికైన విద్యార్థులతో కళాశాల బృందం

ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: స్థానిక పట్టణంలో సోమవారం నియోజకవర్గంలోని ప్రవేశిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర విజయవంతం చేయాలని బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి అగ్రనేతలు విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, జి.షమీం అస్లాంలతో పాటు వేలాది మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిటియం రోడ్డు, చిత్తూరు బస్టాండ్ మీదుగా బెంగళూరు బస్టాండ్, నీరుగట్టువారిపల్లె, అంగళ్ళు మీదుగా వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తున్న స్థలం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళల జీవితాలలో వెలుగు నింపిన సావిత్రిభాయిపూలే

ప్రజాశక్తి - క్యాంపస్

ఆధునిక భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలైన సావిత్రిభాయి పూలే మహిళల జీవితాలలో వెలుగు నింపారని ప్రొఫెసర్ ప్రేమావతి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీలో సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా విద్యా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రతి మహిళా సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జీవితంలో ఉన్నతంగా రాణించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చట్టాలు చేసి మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. విద్యా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు వేడియం భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వం కొత్తచట్టాలను తీసుకురావాలన్నారు. అమ్మ అనాథ నిర్వాహకురాలు భూలక్ష్మి, తెలుగు భాషోధ్యమ సమితి శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించిన ప్రేమ ఏదీ లేదని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన యుటిఎఫ్ నాయకురాలు దేవరాల నిర్మలతో పాటు జి.సావిత్రి, రుక్మిణి, జ్యోతి, శివపార్వతి, విజయలత, సుభాషిణి, లక్ష్మీ ప్రసూన, ఎం.భార్గవి, ఏంజలినాలకు ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ద్రవిడ యూనివర్శిటీ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, గంగవరం శ్రీదేవి, ప్రిన్సిపల్ వివి.రమణి, శ్రీరాములు, నరసింహులు, నాగరాజు, శ్రీమన్నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారానికి ఎంపికైన నిర్మలను సన్మానిస్తున్న నిర్వాహకులు

3న ఇంటర్ జోనల్స్ ఆటల పోటీలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం

జనవరి 3న సీనియర్స్ ఇంటర్ జోనల్స్ ఆటలు పోటీలు వెదురుకుప్పంలో జరుగుతాయని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ రెడ్డి తెలిపారు. జనవరి 3వ తేదీ నుంచి 11వ తేదీ వరకు సీనియర్స్ ఇంటర్ జోనల్స్ బాల, బాలికల ఆట పోటీలు జరుగుతాయని తెలిపారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

బంగారుపాళ్యం: యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను మండల విద్యాశాఖాధికారి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మండల వనరులు కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఎంఇఒ మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్ కొత్త నడవాలని, ఇందు కోసం అన్ని సంఘాలు ఉపాధ్యాయులు ప్రభుత్వ బడులను బలోపేతం చేసి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ నాయకులు ధనంజయరాజు, ఆబు, మొగిలయ్య, హామీబ్, పరమానందయ్య, వాసుదేవయ్య, జమున, ఆదిలక్ష్మి, కమలాపతి, సుబ్రమణ్యం, శివయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.











ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చౌడేపల్లి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ యువ నాయకులు ప్రదీప్ రాజు అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతి కోటూరు గ్రామంలో ఉర్ధూ పాఠశాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు పూలచంద్రమౌళి, ఎంఇఒ కేశవరెడ్డితో పాటు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవగాహన

ప్రజాశక్తి-చౌడేపల్లి

జనవరి 2వ తేది నుంచి మండలంలో జరుగే జన్మభూమి కార్యక్రమంపై స్థానిక ఎంఆర్‌సిలో ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కేశవరెడ్డి మాట్లాడుతూ ఆయపంచాయతీలలో జరుగు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తప్పకుంగా పాల్గొనాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం విధ్యాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను వివరించాన్నారు. అదేవిధంగా విధ్యపట్ల ప్రజలకు వచ్చేసందేహాలతో పాటు విధ్య ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

